بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 42

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

15 అక్టోబర్ 2020, 27 సఫర్ 1442, హి.ఖ, 15 ఇఖా 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا
خُذُوۡا حِذۡرَکُمۡ
فَانۡفِرُوۡا ثُبَاتٍ
اَوِ انۡفِرُوۡا جَمِیۡعًا○

అనువాదం: ఓ విశ్వాసులారా! మీ రక్షణ సామాగ్రిని ఏర్పాటు చేసుకోగలరు, అందుకోసం చిన్న చిన్న బృందాలు గానైన, పెద్ద పెద్ద బృందాలుగానైన బయలు దేరుము. (నిసా: 72)

**ఎవరిని కూడ తక్కువ చేసి చూడకూడదు. మనస్సును గాయపర్చకూడదు. జమాఅత్‌లో పరస్పరం గొడవలు, తగాదాలు ఉండకూడదు. ధార్మిక సోదరులను ఎన్నడు కూడ చులకనగా చూడకూడదు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

సద్గుణాలు ఎంతటి సమయస్ఫూర్తిని కల్గి ఉండాలనగా, ఎవరికైన సదుద్దేశముతో మంచిని గూర్చి అర్థం అయ్యేటట్లు చూడాలన్నా మరియు చెడులను గూర్చి హెచ్చరించాలన్నా వారికి చెడుగా అనిపించకూడదు. ఎవరిని కూడ తక్కువ చేసి చూడకూడదు. మనస్సును గాయపర్చకూడదు. జమాఅత్‌లో పరస్పరం గొడవలు, తగాదాలు ఉండకూడదు. ధార్మిక సోదరులను ఎన్నడు కూడ చులకనగా చూడకూడదు. సిరి సంపదలను లేదా వంశప్రతిష్టలను చూసుకొని ఇతరులను అధములుగా మరియు హీనులుగా భావించకుము. నిష్టాపరులే దేవుని దృష్టిలో గౌరవనీయులు. అందుకే ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం (హుజ్రాత్ :14) అని ఖుర్ఆన్‌లో తెలుపడం జరిగింది. ఇతరుల పట్ల కూడ సద్గుణాలతో వ్యవహరించవలెను. చెడు గుణాలను ప్రదర్శించువారు కూడ మంచి వారు కాదు. ప్రజలు మన జమాఅత్‌తో వ్యాజ్యాములు కొనసాగించాలని అవకాశం కోసం చూస్తున్నారు. ప్రజల కోసం ఒకే ప్లేగ్ వ్యాధి, మన జమాఅత్ వారి కొరకు రెండు ప్లేగ్ వ్యాధులు. ఒకవేళ ఈ జమాఅత్ సభ్యులలో ఏ ఒక్కరు తప్పు చేసినా కూడ , ఆ ఒక్కరి వలన మొత్తం జమాఅత్‌కు తలవంపులు వస్తుంటాయి. అందుకే వివేకం, విజ్ఞత, విస్మరణ తత్వంను పెంపొందించుకోవాలి. మూర్ఖుని కంటే మూర్ఖునికి కూడ ఓర్పుతో, ఓపికతో సమాధానం చెప్పాలి. దూషించు వారి సమాధానాలు దుషణలు కావు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం బోధనలలో కూడ ఇలాంటి వివేకం గలదని నేను గ్రహించాను.....వారు ఎంతో సున్నితమైన బోధనలు బోధించినప్పటికి యూదులు వారిని క్షణం పాటు కూడ సేద తీరనివ్వలేదు. ఆనాటి పరిస్థితులు ఇంజీల్ బోధనలనే కోరుకున్నాయి కావచ్చును. నేడు కూడ మన జమాఅత్ పరిస్థితులు సుమారుగా ఇలానే ఉన్నాయి. మార్టిన్ క్లార్క్ క్రైస్తవుడి వ్యాజ్యములో ముహమ్మద్ హుస్సేన్‌యే సాక్ష్యమివ్వడాన్ని మీరు చూడలేదా?. ఇలాంటి పరిస్థితులలో సమాజంతో ఎలాంటి నమ్మకాన్ని కల్గి ఉండగలము?. పైగా ప్రభుత్వాన్ని కూడ త్రప్పు ద్రోవ పట్టించడం జరుగుతుంది. ప్రభుత్వం కూడ కొంత వరకు బలహీనతను కల్గియున్నది. దేవుడు అలా కాకుండా కాపాడుగాకా! ప్రభుత్వం చెడు అభిప్రాయాన్ని ఏర్పర్చుకోవచ్చును. ఎందుకనగా ప్రభుత్వాలు సర్వం తెలిసి ఉండవు కదా!. అందుకోసమే ప్రభుత్వానికి అనేక సార్లు ప్రత్యేకించి మెమోరియల్‌ను పంపించవలసి వచ్చింది. అంతేగాకా తమ పరిస్థితులను గూర్చి కూడ ఎప్పటికప్పుడు సమాచారమును అందరించ వలసి వస్తుంది. తద్వారా ప్రభుత్వానికి సత్యం, నిజం తెలుస్తుంది. కావున ఈ కష్ట కాలంలో తమ మనస్సును చంపుకోని నిష్టాపరతను అలవర్చుకోవాలి. మీరు హితబోధను, గుణపాఠంను అర్థం చేసుకోవాలని మాత్రమే నేను ఈ విషయాలను తెల్పుచున్నాను.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 193-194,ఖాదియాన్)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జొహర్ మరియు అసర్ నమాజ్ చదువించునప్పుడు అప్పుడప్పుడు ఒక్కొక్క సూక్తి మాకు వినిపించేది:**

హజ్రత్ అబూ ముఅమ్మర్ ఇలా తెల్పినారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జొహర్ మరియు అసర్ నమాజ్‌లో ఖుర్ఆన్ మజీద్ పఠించేవారా? అని నేను హజ్రత్ ఖబ్బాబ్ రజి బిన్ అరత్‌ను ప్రశ్నించగా, వారు అవును అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) పఠించిన విషయం నీకు ఎలా తెలుసు? అని నేను వారిని మరల ప్రశ్నించగా, హుజూర్ (స) గడ్డం కదులుతుండగా తెలుసుకున్నాను అని సమాధానం ఇచ్చారు.

అబూ ఖతాదహ్ ఇలా తెల్పినారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జొహర్ మరియు అసర్ నమాజ్‌లలో మొదటి రెండు రకాతులలో ఫాతిహాతో పాటు ఇతర సూరాహ్‌లను కూడ పఠించేవారు, అప్పుడప్పుడు కొన్ని సూక్తులు మాకు వినిపించేవి.

హజ్రత్ బరఅ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెల్పినారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇషా నమాజ్‌లో వత్తీని వజ్జైతూన్ ను పఠించుచుండగా నేను విన్నాను. హుజూర్ (స) వలె మధురముగా పఠించువారిని నేను మరొకరిని చూడలేదు.

హజ్రత్ జాబిర్ రజి బిన్ సమ్రహ్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజితో అన్ని విషయాలలో ప్రజలు నీపై ఫిర్యాదులు చేస్తున్నారు, చివరికి నమాజ్ విషయంలో కూడ అని తెలుపగా అందుకు హజ్రత్ సఅద్ రజి "నేను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమాజ్ వలే ప్రజలకు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను చదువించేవాడిని. ఆ విధానంలో నేను ఏ కొద్ది పాటి వ్యత్యాసాన్ని కూడ రానివ్వలేదు. మొదటి రెండు రకాతులను ఎక్కువ సమయం చదువించే వాడిని, తదుపరి రెండు రకాతులను తక్కువ సమయం చదువించే వాడిని" అని తెలుపగా, అందుకు హజ్రత్ ఉమర్ రజి " నీ విషయంలో నాకు ఇలాంటి నమ్మకమే ఉన్నది" అని ఉమర్ రజికు సమాధానం ఇచ్చారు.

## హజ్రత్ ఈసా (అ) ను గూర్చి కూడ ఈ రెండు దైవ విశిష్టతలనే పేర్కొనడం జరిగింది.

**అనువాదం:** నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథమును, వివేకమును బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు, వివేకవంతుడు.

(అల్-జుముఅ : 03-04)

**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహు తాలా ఈ సూక్తులను ఈ విధముగా విశదీకరించిరి:** "ఈ సూక్తులలో ఏ చివరి వర్గమును గూర్చి ప్రస్తావించబడినదో ఆ వర్గములో కూడ పై సూక్తిలో పేర్కొనబడిన ప్రవక్తయే అవతరించునని స్పష్టముగా తెలుపడమైనది. కాని ఈ సూక్తి చివరిలో మాత్రం 2వ నెంబర్ సూక్తిలో పేర్కొనబడిన నాలుగు విశిష్టతలను గూర్చి మాత్రం పేర్కొనబడలేదు. కేవలం అజీజ్ మరియు హకీమ్ అనే రెండు విశిష్టతలను మాత్రం తెలుపడం జరిగింది. తద్వారా తెలియు విషయమేమనగా, ముందుగా పేర్కొనబడిన ప్రవక్తయే రెండవసారి మరల అవతరించడు. కేవలం అతని ప్రతిరూపంలో ధర్మశాస్త్ర రహితముగా అవతరించును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా హజ్రత్ ఈసా (అ) ను గూర్చి కూడ ఈ రెండు దైవ విశిష్టతలనే పేర్కొనడం జరిగింది. అని అల్లాహ్ తాలా తెలిపెను. (అన్నిసా:159)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

**జంతువుల పట్ల కరుణ :-**

జంతువులు కూడ అల్లాహ్ సృష్టియే. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేకచోట్ల పశువులను, చతుష్పాదులను ఒక చిహ్నముగా పేర్కొనెను. అంతేగాకా నీతిమార్గమును పొందుటకు వాటిని పరీక్షించమని సూచించెను. పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విషయమును గూర్చి అన్ఆమ్ అనే ఒక అధ్యాయమే గలదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమస్త జీవులకు కృపాశీలురుగా పంపబడినారు. కావున వారు (స) జంతువుల పట్ల దయ మరియు కటాక్షములతో కూడిన ఆదర్శములను కూడ ప్రదర్శించారు. ఇతరులను కూడ ప్రదర్శించమని ఆదేశించారు.

ఒకసారి హుజూర్ (స) ఒక మదీనాకు చెందిన అనుచరుడి తోటలొకి ప్రవేశించారు. అక్కడ ఒక ఒంటె హుజూర్ (స) ను చూసి అరవసాగింది. దాని కళ్ళ నుండి కన్నీరు కారుచుండెను. హుజూర్ (స) దానిపై తన చేతిని కటాక్ష్యముతో నిమరగా అది ప్రశాంతమొందెను. తరువాత ఈ ఒంటె ఎవరిదని వారు (స) అడుగగా, ఒక అన్సారి నాదని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) నీవు దీనిని ఆకలితో ఉంచుతున్నావు. శక్తికి మించిన పనిని దీనితో చేయించు కుంటున్నావని ఈ ఒంటె నాతో ఫిర్యాదు చేసింది. దేవుడు నిన్ను ఈ ఒంటెకు యజమానిని చేసినందున దీని విషయంలో నీవు దేవునికి భయపడుమని హెచ్చరించిరి. (సునన్ అబూదావూద్)

హజ్రత్ సహల్ (ర) ఇలా తెల్పిరి, హుజూర్ (స) ఒక ఒంటెను చూసిరి. అది ఆకలితో ఉండడం వలన దాని పొట్ట నడుముకు అతుక్కు పోయినట్లు ఉండెను. దానిని చూసిన హుజూర్ (స) ఇది బలము లేని జంతువు, ఇది ఆరోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే దీని పై ప్రయాణము చేయుము. అంతేగాకా అది ఆరోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే దాని మాంసమును భుజించుమని సెలవిచ్చిరి. (సునన్ అబూదావూద్..)

ఒక అనుచరుడు అబ్దుల్లాహ్ (ర) ఇలా తెలిపెను: ఒక ప్రయాణంలో మేము హుజూర్ (స)తో గలము. ఒక చిన్న పిచ్చుకను చూశాము. దానికి రెండు పిల్లలు గలవు. మేము దాని పిల్లలను తీసుకున్నాము. ఆ పిచ్చుక మాపై ఎగరసాగింది. హుజూర్ (స) ఆ పిచ్చుక నుండి దాని పిల్లలను దూరం చేసి దానికి ఎవరు ఇబ్బంది కల్గించారు, దాని పిల్లలను దానికి అప్పజెప్పండి అని హెచ్చరించిరి. ( (సునన్ అబూదావూద్..)

హజ్రత్ ఆయిషా (ర) ఇలా సెలవిచ్చిరి. ఒకరోజు నేను ఒక ఒంటె మీద ప్రయాణం చేస్తున్నాను. అది బద్దకముతో మధ్య మధ్యన ఆగుచు నన్ను ఇబ్బందికి గురి చేయుచుండెను. అందుకు నేను దానిని వేగంగా పరుగెత్తించుటకు ప్రయత్నించాను. హుజూర్ (స) ఆ దృశ్యంను చూసి కనికరముతో వ్యవహరించుమని సూచించిరి. ( సహీ ముస్లిం, కితాబుల్ ..)

హుజూర్ (స) తమ అనుచరులతో ఒకసారి ప్రయాణించసాగిరి. దారిలో ఒక చోట ఒక పక్షి గ్రుడ్డు కనిపించింది. ఒక అనుచరుడు ఆ గ్రుడ్డును తీసుకున్నాడు. అది గమనించిన పక్షి ఆవేదనతో, దు:ఖముతో కలవరపడుచూ హుజూర్ (స) పై ఎగరసాగెను. హుజూర్ (స) మీలో ఎవరు దీని గ్రుడ్డును తీసారు అని ప్రశ్నించగా ఒక అనుచరుడు హుజూర్ నేనే దాని గ్రుడ్డును తీశాను అని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) దానిపై దయ చూపిస్తూ, దాని గ్రుడ్డును దాని చోట పెట్టి రమ్మని హెచ్చరించిరి.

మరొక ప్రస్తావనలో ఈ విధముగా గలదు. సుదూర ప్రయాణాలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు వంతులు వంతులుగా జంతువులపై ప్రయాణించే వారు. తద్వారా ఆటంకములు గల దారులలో, ఇసుక దిబ్బలలో, అదిక బరువు వలన జంతువులకు ఎలాంటి ఇబ్బంది మరియు బాధ కలుగకూడదనేది ముఖ్యోద్దేశం. బలిష్టముగా లేని జంతువుపై ముగ్గురుగాని, అధిక బరువును గాని మోపినచో హుజూర్ (స) అయిష్టాన్ని వ్యక్తపర్చేవారు. అనగా హుజూర్ (స) జంతువులకు విశ్రాంతిని కల్పించుటకు, వాటి సేద తీరుటకు ప్రయాణం మధ్యలో కొంత సేపు విడిది చేసేవారు. జంతువులను కౄరముగా గాయపర్చడంను, మొక్కుబడులు తీర్చుకొనుటకు లేదా తమ ప్రమాణాలను పూర్తి చేసకొనుటకు జంతువులను సజీవంగా ఉన్నప్పుడే వాటి నుండి మాంసమును వేరు చేయడంను నిషేదించిరి. పైగా అట్టి చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తపర్చేవారు.

అదే విధముగా అల్లాహ్ మార్గములో ఉపయోగపడే యుద్ధపు గుర్రాలను అమితముగా ప్రేమించేవారు. వారి (స) ఈ ప్రేమను తమ అనుచరులలో మరియు ఇతర ప్రవక్తలలో ఎక్కడ కూడ మనకు కనిపించలేనంతగా వ్యాపింపజేశారు. వాటిని "సేవకులు" అనే భిరుదుతో సత్కరించేవారు. వాటి ఆరోగ్యము పట్ల, వాటి ఆహార, పానీయాల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపమని ఆదేశించేవారు. ఈ విధముగా వారు తన సమాజంతో ఇలా ఉపదేశించారు. " అల్ ఖైలు మాకూదున్...... యౌమిల్ ఖియామతి" అనగా అంతిమ దినము వరకు నా సమాజము కొరకు గుర్రముల నొదిటిపై అల్లాహ్ తాలా శుభమును కల్పించాడు." (బుఖారి, హదీస్...)

అదే విధముగా ఒంటెలు మరియు మేకల లాభము గురించి తెల్పుచూ తమరు (స) ఇలా ఉపదేశించిరి. " అల్ ఇబలి అజ్‌ల అహ్‌లిహీ.......బరకతి" అనగా ఒంటె తన యజమానుల కొరకు గర్వకారిగా, గౌరవముగా మరియు మేకలు తమను పొషించు వారి కొరకు భాగ్యముకు కారకముగా ఉండునని తెల్పిరి.

ఒక హదీస్‌లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోడిని దూషించకుము ఎందుకనగా అది నమాజ్ కొరకు మేల్కొలుపునని తెల్పిరి. (అబూదావూద్ ....హదీస్ 191)

దాహంతో ఉన్న ఒక కుక్కకు నీరు త్రాగించి స్వర్గమునకు అర్హురాలైన వ్యభిచార స్త్రీ మరియు ఒక పిల్లిని ఆకలి దప్పికలతో ఉంచడం వలన నరకం వెళ్లిన మరొక స్త్రీ సంఘటనలను వినిపించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జంతువులతో ఉత్తమముగా వ్యవహరించుటను గూర్చి, వాటి ఆకలి దప్పికలను తీర్చినచో దేవుడు ఎంతో ఎక్కువ పుణ్యమును, ప్రతి ఫలమును అందించునని బోధించిరి. ఈ విషయాల వైపు శ్రద్ధ కల్పించిరి.

అజ్ఞాన కాలంలో జంతువులతో చాలా నీచముగా ప్రవర్తించే వారు, ఆచారము పేరుతో వాటిని రకరకాలుగా హింసించేవారు. ఇరులోకాల కరుణామయుడు హజ్రత్ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం వారిని ఆచారాల పేరుతో లేదా మరే విధముగానైనా జంతువులకు ఎలాంటి హానిని తలపెట్టరాదని బోధించిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) గారి కథనము ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తహ్‌రీష్ బైనుల్ బహాయిమి " అనగా జంతువులను పరస్పరము పోట్లాడింపజేయుటను నిషేదించేవారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. జంతువుల చెవులు, ముక్కులు కోయువారిని అల్లాహ్ శపించును. అంతే గాకుండా జంతువులను గురిపెట్టి వేదించడం లేదా క్రీడా, వినోదాల పేరిట జంతువులను పరుగెత్తించడం వంటివాటిని దేవుడు అయిష్టపడునని హెచ్చరించిరి.

అదే విధముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కౄరమైన, హాని తలపెట్టే జంతువులను అనగా, పాములు, తేళ్ళు మొ॥ వాటిని చంపుటకు అనుమతి నిచ్చిరి. ఎందుకనగా వాటిని చంపుటలో ఉపకారం మరియు మేలు గలవు. కాని వాటిని కూడ హింసాత్మక పద్ధతిలో చంపకూడదని ఆజ్ఞాపించిరి. అదే విధముగా జంతువులను హతమార్చుటను, వాటిని అగ్నిలో పడవేయుటను జగత్తు ప్రవక్త, దయాసాగరుడు సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించిరి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వధించే జంతువులతో కూడ ఉన్నతముగా వ్యవహరించమని బోధించిరి. నీవు వధించేటప్పుడు మేలైన పద్ధతిని అనుసరించుము. అనగా తమ కత్తిని పదును చేసుకొని, జంతువుకు విశ్రాంతిని కల్పించుము. (తిర్మిజి .........)

మొత్తానికి హుజూర్ (స) దయ, అనుగ్రహం, వైభవమును కేవలం మానవ జాతిలోని అన్ని వర్గాల వారికే (12వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

ఈ రోజు ప్రస్తావించబడుచున్న బద్రీ అనుచరుని పేరు హజ్రత్ బిలాల్ బిన్ రిబాహ్ రజి. హజ్రత్ బిలాల్ రజి తండ్రి పేరు రిబాహ్ కాగా, తల్లి పేరు హమామత్. హజ్రత్ బిలాల్ రజి ఉమయ్య బిన్ ఖలఫ్ గారి బానిసగా ఉండేవారు. హజ్రత్ బిలాల్ రజిను అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలిచేవారు. మరి కొన్ని కథనాలలో అబూ అబ్దుర్రహ్మాన్, అబూ అబ్దుల్ కరీం, అబూ అమర్ అని కూడ పిలుచుకునేవారని గలదు. హజ్రత్ బిలాల్ రజి తల్లి ఎబిసీనియాకు చెందిన వారు. కాని తండ్రి మాత్రం అరబ్ ప్రాంతానికి చెందినవాడు.

ఒక కథనము ప్రకారం హజ్రత్ బిలాల్ రజిమక్కాలో జన్మించారు. కాని వీరిని ఖాందిశీకులుగానే గుర్తించేవారు. అనగా అసలు సిసలైన అరబ్ తెగకు చెందిన వారు కాదని అర్థం. మరొక కథనంలో హజ్రత్ బిలాల్ సూరాత్‌లో జన్మించినట్లు గలదు. సూరాత్ అనే ఈ ప్రాంతము ఎబిసీనియా మరియు యమన్ దేశాల మధ్యలో ఉంటుంది. ఈ ప్రాంతంలో అన్ని రకాల వర్గాల వారు కలవిడిగా ఉంటూ జీవనాన్ని కొనసాగుస్తుంటారు.

హజ్రత్ బిలాల్ రజిఅనేక వివాహాలు చేసుకున్నారు. వారి సతీమణులలో కొందరు అరబ్‌లోని గొప్పగొప్ప కుటుంబాలకు చెందిన వారు కూడ గలరు. వారి రజి ఒక భార్యామణి పేరు హాలా బిన్త్ ఔఫ్, వీరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారికి సోదరి. మరొక భార్యామణి పేరు హింద్ ఖౌలా నియా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అబూ బుకైర్ వంశానికి చెందిన మహిళతో కూడ హజ్రత్ బిలాల్ రజి వివాహం జరిపించారు. హజ్రత్ అబూ దర్దా రజియల్లాహ్ తాలా అన్‌హు వంశంలో నుండి కూడ హజ్రత్ బిలాల్‌రజి వివాహం చేసుకున్నారు, కాని ఆ భార్య నుండి ఎలాంటి సంతానం కలుగలేదు.

హజ్రత్ బిలాల్ రజి ప్రస్థానం చేసి మదీనా వచ్చినప్పుడు వారు హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా రజి ఇంట్లో బస చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్ రజి మరియు హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ రజి మధ్య సోదరత్వంను నెలకొల్పినారు. మరొక కథనములో హజ్రత్ బిలాల్ రజి మరియు హజ్రత్ అబూ రూయహ్ ఖైస్మి రజిల మధ్య సోదరత్వంను నెలకొల్పినట్లు గలదు.

హజ్రత్ బిలాల్ రజి మొట్ట మొదటి అజాన్ ఇచ్చువ్యక్తిగా కూడ భాగ్యమును పొందాడు. హజ్రత్ బిలాల్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవించినంత కాలం ప్రయాణంలోను, ఇంట్లోను అజాన్ ఇచ్చువ్యక్తిగానే కొనసాగారు. ఇస్లాం చరిత్రలో అజాన్ ఇచ్చిన మొట్ట మొదటి వ్యక్తి కూడ బిలాల్ గారే.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ముగ్గురు అజాన్‌లు ఇచ్చేవారు ఉండేవారు. హజ్రత్ బిలాల్ రజి, అబూ మొహ్‌జూరత్ రజి, అమర్ బిన్ ఉమ్మే మక్తూమ్ రజి.

ప్రస్తుతం నేను కొందరు మృతులను గూర్చి తెలియజేయుదును. వారి జనాజ నమాజ్ కూడ చదువించెదను. కావున మిగిలిన ప్రస్తావన తదుపరి జుమాలో ప్రసంగించెదను. ఇన్షా అల్లాహ్. మొదటి ప్రస్తావన చిరంజీవి రవూఫ్ బిన్ మఖ్సూద్ జూనియర్ బెల్జియం గారిది. వీరు యు.కే జామిఅ అహ్మదియ్య విద్యార్థి. వీరు సెప్టెంబర్ 4వ తేదిన మృతి చెందారు. రెండవ జనాజ జఫర్ ఎక్బాల్ ఖురైష్ గారిది. వీరు ఇస్లామాబాద్‌కు చెందిన మాజి నాయిబ్ అమీర్ జిల్లా ఇస్లామాబాద్ గారు. వీరు సెప్టెంబర్ 3వ తేదిన 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.మరొక జనాజ నమాజ్ గౌ॥ ముబష్షీర్ లతీఫ్ గారిది. వీరు సుప్రీంకోర్టు న్యాయవాదులు. ప్రస్తుతం కెనడాలో ఉంటున్నారు. వీరు గతంలో లాహోర్‌లో ఉండేవారు. మే 5వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, మన్నించుగాకా! వారి స్థాయిని అంతస్తులను పెంచునుగాకా!, వారి కుటుంబ సభ్యులకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును మనశ్శాంతిని అనుగ్రహించు గాకా!, ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 సెప్టెంబర్ 2020, (11 తబూక్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు ప్రస్తావించబడుచున్న బద్రీ అనుచరుని పేరు హజ్రత్ బిలాల్ బిన్ రిబాహ్ రజి. హజ్రత్ బిలాల్ రజి తండ్రి పేరు రిబాహ్ కాగా, తల్లి పేరు హమామత్. హజ్రత్ బిలాల్ రజి ఉమయ్య బిన్ ఖలఫ్ గారి బానిసగా ఉ ండేవారు. హజ్రత్ బిలాల్ రజిను అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలిచేవారు. మరి కొన్ని కథనాలలో అబూ అబ్దుర్రహ్మాన్, అబూ అబ్దుల్ కరీం, అబూ అమర్ అని కూడ పిలుచుకునేవారని గలదు. హజ్రత్ బిలాల్ రజి తల్లి ఎబిసీనియాకు చెందిన వారు. కాని తండ్రి మాత్రం అరబ్ ప్రాంతానికి చెందినవాడు. హజ్రత్ బిలాల్ రజి ఎబిసీనియాకు చెందిన సామి అనే వర్గానికి చెందినవారని చరిత్రకారులు వ్రాసారు. అనగా అతి పురాతనమైన వర్గముగా ఈ సామి వర్గాన్ని చెప్పుకోవడం జరుగుతుంది. అంతేగాకా అరబ్‌కు చెందిన కొన్ని అరబ్ తెగలవారు చాలా కాలం క్రితం ఎబిసీనియాకు వలస వెళ్ళి జనజీవనం కొనసాగించారు. అందుకే వారి వంశీయుల రూపు రేఖలు కూడ ఆఫ్రీకాకు చెందిన ఇతర వర్గాల వారి వలనే మారిపోయాయి. కాని అక్కడి ప్రాంతీయుల అలవాట్లు, అభిరుచులు మాత్రం వీరు అలవర్చుకోలేక పోయారు. తరువాత కాలంలో వారిలో అనేకులు బానిసలుగా అరబ్ దేశానికి తిరిగి వచ్చారు. కాని వారు నల్లటి రంగు రూపు రేఖలను కల్గి ఉన్నందున వారిని అరబ్‌లు కూడ నిగ్రోలుగానే అనగా ఎబిసీనియా ప్రాంతీయులుగానే భావించేవారు.

ఒక కథనము ప్రకారం హజ్రత్ బిలాల్ రజిమక్కాలో జన్మించారు. కాని వీరిని ఖాందిశీకులుగానే గుర్తించేవారు. అనగా అసలు సిసలైన అరబ్ తెగకు చెందిన వారు కాదని అర్థం. మరొక కథనంలో హజ్రత్ బిలాల్ సూరాత్‌లో జన్మించినట్లు గలదు. సూరాత్ అనే ఈ ప్రాంతము ఎబిసీనియా మరియు యమన్ దేశాల మధ్యలో ఉంటుంది. ఈ ప్రాంతంలో అన్ని రకాల వర్గాల వారు కలవిడిగా ఉంటూ జీవనాన్ని కొనసాగుస్తుంటారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 174–175, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్2017)(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 1, పుట 415, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2008) (రోషన్ సితారే, గులాం బారి సైఫ్ గారు, సంపుటి 1, పుట 145) (ఉసదుల్ ఘాబా

(అనువాదం) సంపుటి 1, పుట 283, ప్రచురణ మక్తబ ఖలీల్).

హజ్రత్ బిలాల్ రజి గోదుమ మరియు నలుపు వర్ణాల కలయిక రంగులో ఉంటారు. బక్కపల్చగా ఉండేవారు, కాని జుట్టు మాత్రం ఒత్తుగా ఉండేది. చెంపలు లోనికి వెళ్ళినట్లుగా కనిపించేవి. (రోషన్ సితారే, సంపుటి 1, పుట 145, రచయిత గులాం బారి సైఫ్)

హజ్రత్ బిలాల్ రజిఅనేక వివాహాలు చేసుకున్నారు. వారి సతీమణులలో కొందరు అరబ్‌లోని గొప్పగొప్ప కుటుంబాలకు చెందిన వారు కూడ గలరు. వారి రజి ఒక భార్యామణి పేరు హాలా బిన్త్ ఔఫ్, వీరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారికి సోదరి. మరొక భార్యామణి పేరు హింద్ ఖౌలా నియా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అబూ బుకైర్ వంశానికి చెందిన మహిళతో కూడ హజ్రత్ బిలాల్ రజి వివాహం జరిపించారు. హజ్రత్ అబూ దర్దా రజియల్లాహ్ తాలా అన్‌హు వంశంలో నుండి కూడ హజ్రత్ బిలాల్‌రజి వివాహం చేసుకున్నారు, కాని ఆ భార్య నుండి ఎలాంటి సంతానం కలుగలేదు. (సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 159, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ ఇషాఅత్ ఉర్దూ బాజార్, కరాచి 2004)(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 8, పుట 339, హాల బిన్తే హౌఫ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005) (తారీఖే దమిష్క్ అల్ కబీరు లి ఇబ్నే అసాకిర్ సంపుటి 10, పుట 334, జికర్ మన్ అస్మా బిలాల్ బిన్ రిబాహ్, దారు అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 2001).

హజ్రత్ బిలాల్ రజికు ఖాలిద్ అనే ఒక సోదరుడు, ఘుఫైరా అనే ఒక సోదరి ఉన్నారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 418, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016).

హజ్రత్ బిలాల్ రజి ఎబిసీనియా వాసులలో మొదటివారు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అనగా ఎబిసీనియా ప్రాంతీయులలో అందరి కంటే ముందుగా విశ్వసించిన వారని అర్థం. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 175, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఇస్లాంను స్వీకరించుటలో అందరికంటే ఈ నలుగురు ముందంజ వేశారు. ఒకరు నేను అనగా అరబ్ వాసులలో మొదట ఇస్లాంను స్వీకరించినది నేను. రెండవ వారు సల్మాన్ ఫార్సి, అనగా ఇరానీయులలో అందరి కన్న ముందు ఇస్లాంను స్వీకరించిన వారు సల్మాన్ ఫార్సిగారు, ఎబిసీనియా నుండి బిలాల్ అనగా నిగ్రోజాతిలో అందరి కంటే ముందుగా బిలాల్ ఇస్లాంను స్వీకరించారు. సొహైబ్ రోమ్‌లలో నుండి అనగా రోమన్ ప్రజలందరిలో సొహైబ్ ముందుగా ఇస్లాంను స్వీకరించారు. (సీరత్ అల్లాముల్ నబ్లా లి ఇమామ్ జహబి, సంపుటి 1, పుట 349, బిలాల్ బిన్ రిబాహ్ మూఅస్సతుల్ రిసాలత్ 2014).

ఉర్వాహ్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ బిలాల్ రజి బిన్ రబాహ్ ప్రారంభంలో ఇస్లాంను స్వీకరించిన వారిలో ఒకరు. పైగా వారు చాలా బలహీనులు. కావున వారు తమ నూతన ధర్మమును వీడనాడ వలనని వారిని అనేక బాధలకు గురిచేశారు. అయినా కూడ వారు ఏనాడు కూడ అశ్వాసుల కోరికను నెరవేర్చలేదు. అనగా వారు ఏనాడు కూడ తమ నోటి వెంట ఇస్లాం ధర్మమును తిరస్కరించలేదు. వారిని ఉమయ్యా బిన్ ఖలఫ్ బాధించేవాడు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 175, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలంను హజ్రత్ బిలాల్ రజి విశ్వసించిన తరువాత బిలాల్ రజిను అవిశ్వాసులు రకరకాల చిత్రహింసలకు గురి చేసేవారు. ప్రజలు హజ్రత్ బిలాల్‌రజిను చిత్రహింసలకు గురి చేయుచున్నప్పుడు బిలాల్ రజి అహద్ అహద్ అని పలికేవారు. అందుకు ప్రజలు మేము చెప్పినట్లుగా ఉచ్చరించుము అని బలవంతపెట్టేవారు. అప్పుడు హజ్రత్ బిలాల్ రజి మీరు చెప్పినట్లుగా ఉచ్చరించుటకు నా నాలుక తిరగడం లేదని వారికి సమాధానం ఇచ్చేవారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ బిలాల్‌ను చిత్రహింసలకు గురిచేయుచూ తమవైపు మరల్చుకోవాలని అవిశ్వాసులు ప్రయత్నించినప్పుడు బిలాల్ రజి అల్లాహ్ అల్లాహ్ అని ఉచ్చరించేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 175, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 2017) (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 283, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ బిలాల్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి యజమానులు హజ్రత్ బిలాల్ రజిను నేలపై పడుకోబెట్టి, వారి వీపుపై మొన తేలిన రాళ్ళను, ఆవు చర్మాన్ని వేసేవారు. ఆపై లాత్ మరియు ఉజ్జానే నీ దైవంగా అంగీకరించమని ఒత్తిడి చేసేవారు. కాని బిలాల్ రజి మాత్రం అహద్ అహద్ అని ఉచ్చరించే వారు. ఒకసారి వారి యజమాని వద్దకు హజ్రత్ అబూబకర్ రజివచ్చి ఇంకా ఎన్ని రోజులు అతనిని అలా చిత్రహింసలకు గురి చేస్తారని మందలిం చారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి వారి యజమాని నుండి 7 ఔకియాలకు బదులుగా వారి నుండి బిలాల్ రజిను కొనుగోలు చేసి స్వతంత్రాన్ని ప్రసాదించారు. ఒక ఔకియా 40 దిర్హములకు సమానం. అనగా 280 దిర్హములకు కొనుగోలు చేశారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఈ విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజితో ఓ అబూబకర్ ! ఆ పుణ్య కార్యములో నాకు కూడ భాగస్వామ్యంను కల్పించుమని కోరినారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఓ రసూలుల్లాహ్! నేను వారికి స్వతంత్రాన్ని ఇచ్చాను అని విన్నవించుకున్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 175, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017) (లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 527, ప్రచురణ అలీ ఆసిఫ్ ప్రింటర్ లాహెూర్).

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ బిలాల్ రజిను ముందుగా తెల్పినట్లుగా 280 దిర్హములకు కొనుగోలు చేసి వారికి స్వతంత్రాన్ని చేకూర్చినారు. మరి కొన్ని కథనాలలో హజ్రత్ అబూబకర్ రజి వారిని 5 ఔఖియాలకు అనగా 200ల దిర్హములకు కొనుగోలు చేసినట్లు గలదు. కొన్ని కథనాలలో 7 ఔఖియాలకు అనగా 280 దిర్హములకు అని, మరి కొన్ని కథనాలలో 9 ఔఖియాలకు అనగా 360 దిర్హములకు కొనుగోలు చేశారని గలదు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 1, పుట 415, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2016).

ఒక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ బిలాల్ రజిను కొనుగోలు చేసిన సమయంలో హజ్రత్ బిలాల్ రజి రాళ్ళ మధ్యలో ఇరుక్కొని ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి 5 బంగారు ఔఖియాలకు బదులుగా హజ్రత్ బిలాల్ రజిను కొనుగోలు చేశారు. అందుకు ప్రజలు అబూబకర్ రజితో ఒకవేళ మీరు ఒక ఔఖియాకు బదులుగా అనగా 40 దిర్హములకు బదులుగా వారిని కొనుగోలు చేయదలచినచో మీకు ఒక ఔఖియాకే విక్రయించేవారని అన్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ వారికి “ ఒకవేళ మీరు అతనిని 100 ఔఖియాలకు అనగా 4 వేల దిర్హములకు విక్రయించినను నేను ఆ వంద ఔఖియాలకు కొనుగోలు చేసేవాడిని” అని సమాధానం ఇచ్చారు.

(సీరత్ అల్లాముల్ నబ్లా లి ఇమామ్ జహబి, సంపుటి 1, పుట 349, బిలాల్ బిన్ రిబాహ్ మూఅస్సతుల్ రిసాలత్ 2014).

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: చిత్రహింసలకు గురి చేయబడుచున్న ఏడుగురు బానిసలకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ స్వతంత్రాన్ని కల్పించారు. వారిలో హజ్రత్ బిలాల్, హజ్రత్ ఆమిర్ బిన్ ఫహిరాత్‌లు కూడ గలరు. (అల్ ముస్తద్రికుల్ సహీహైయిన్ లిల్ హాకిమ్, జికర్ బిలాల్ బిన్ రిబాహ్ సంపుటి 3, పుట 321, హదీస్ 5241, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ రజి ఇలా అనేవారు: హజ్రత్ అబూబకర్ రజి మన నాయకుడు. మన

నాయకుడైన హజ్రత్ బిలాల్ రజిను వారు విడిపించారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్సుహాబున్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ బిలాల్ బిన్ రిబాహ్ మౌలా అబీ బకర్, హదీస్ 3754).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్హ్ హజ్రత్ బిలాల్ రజిను చిత్ర హింసలకు గురి చేయు విషయంను మరియు హజ్రత్ అబూబకర్ రజి వారిని విడిపించిన ఘటనను గూర్చి ఈ విధముగా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనేక జాతులకు చెందిన బానిసలు విశ్వసించారు. వారిలో నిగ్రోజాతికి చెందిన బిలాల్ రజి మరియు రోమ్‌ల మతానికి చెందిన సోహైబ్ రజి, క్రైస్తవ మతానికి చెందిన జబీర్ రజి మరియు సోహైబ్‌లు రజి, అన్యారాధనలకు చెందిన బిలాల్ రజి మరియు అమ్మార్ రజిలు గలరు. బిలాల్ రజిను అతని యజమాని కాలిపోతున్న ఇసుకపై పడుకోబెట్టి వారి చాతిపై బండరాళ్ళను పెట్టేవాడు లేదా పిల్లలను ఎగిరి దూకమనేవాడు. నిగ్రోజాతికి చెందిన బిలాల్ మక్కా నాయకులలో ఒకరైన ఉమయ్యా బిన్ ఖలఫ్ యొక్క బానిసగా ఉండేవారు. ఉమయ్యా వేసవికాలంలో మండుతున్న ఎండలో బిలాల్‌ను నగరం నుండి బయటికి తీసుకవెళ్ళి కాలిపోతున్న ఇసుకపై బట్టలు లేకుండా పడుకోబెట్టి పెద్ద పెద్ద బండరాళ్ళను వారి చాతిపై పెట్టి లాత్ మరియు ఉజ్జానే ఆరాధ్య దైవముగా అంగీకరించమని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును వదిలివేయమని చిత్రహింసలకు గురి చేసేవాడు. కాని బిలాల్ మాత్రం అహద్ అహద్ అనగా దేవుడు ఒక్కడే దేవుడు అక్కడే అని పలికేవారు. ఈ సమాధానమునే పదే పదే విన్నందుకు ఉమయ్యకు ఇంకా కోపం వచ్చేది. అందువలన వారి మెడలో త్రాడును కట్టి తిరుగుబోతు పిల్లలకు అప్పగించి, ఇతనిని మక్కా నగరపు వీధులలో రాళ్ళపై నుండి ఇడ్చుకొని పోండి అని ప్రోత్సహించేవాడు. వారి ఆగడాల వలన బిలాల్ శరీరం రక్తంతో నిండిపోయేది. అయినా కూడ బిలాల్ అల్లాహ్ ఒక్కడే అల్లాహ్ ఒక్కడే అని పలికేవారు. కొంత కాలం తరువాత అల్లాహ్ తాలా ముసల్మానులకు మదీనాలో ప్రశాంతతను అందించినాడు. ఫలితముగా వారు స్వతంత్రముగా నమాజ్‌లు చదువుకునేవారు. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌ను అజాన్ ఇచ్చుటకు నియమించారు. ఈ నిగ్రోజాతికి చెందిన బానిస బిలాల్ అజాన్ ఇచ్చునప్పుడు అష్‌హద్ అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్ అని పలుకుటకు బదులుగా అస్‌హద్ అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్ అని పలుకేవారు. వారి పరిస్థితి తెలియని మదీనా వాసులు ఈ పదాలను విని నవ్వుకునేవారు. ఒకసారి బిలాల్ అజాన్ వింటూ మదీనా ప్రజలు నవ్వుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల వైపు చూస్తూ మీరు బిలాల్ అజాన్‌ను విని నవ్వుచున్నారా?, కాని అల్లాహ్ తాలా అతని అజాన్‌ను విని సింహాసనంపై సంతోషిస్తున్నాడు అని హెచ్చరించారు. ఒక విధముగా హుజూర్ (స) గతంలో జరిగిన ఘటనను గుర్తుచేస్తున్నారు. బిలాల్ షీన్ అని పలుకలేక పోవడాన్నే మీరు చూస్తున్నారు. షీన్ మరియు సీన్ అనే అక్షరాలలో ఏమి ఉన్నది?. దగదగ మండిపోతున్న ఎండలో కాలిపోతున్న ఇసుకపై బట్టలు లేకుండా పడుకోబెట్టి ఆపై వారి చాతిపై దుష్టులు పాదరక్షకులతోనే ఎగిరి గంతులేసేవారు. అంతేగాకా నీకు ఇప్పటికైనా బుద్ధి వచ్చిందా? రాలేదా? అని అడుగేవారు. కాని బిలాల్ మాత్రం సరిగా పలుకరాకున్నను అహద్ అహద్ అని దేవుని ఏకత్వంనకు సాక్ష్యాన్ని ఇస్తూ, తన విధేయతను, సిద్ధాంతమును, పటిష్ట విశ్వాస హృదయ సాక్ష్యాన్ని ఇచ్చేవారు. కావున వారి అస్‌హద్ అనేక మంది అష్‌హద్ కన్న చాలా గొప్పది అనే విషయం అల్లాహ్ తెలుసు. వారిపై జరుగుచున్న దౌర్జన్యాన్ని చూసి తట్టుకోలేక హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హ్ వారి యజమానికి నగదు ఇచ్చి వారిని అతని నుండి విడిపించారు. అలా అనేక మంది బానిసలకు హజ్రత్ అబూబకర్ రజి తన ధనంతో విముక్తిని కల్పించారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, 193-194)

హజ్రత్ బిలాల్ రజి మొదటి సంవత్సరంలోనే విశ్వసించిన విశ్వాసులలో పరిగణించబడుతారు. వారు ఇస్లాం స్వీకరించునాటికి కేవలం ఏడుగురు మాత్రమే ఇస్లాంను స్వీకరించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 176, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2017).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి ఇలా ఉల్లేఖించారు: అందరికన్న ముందుగా ఏడుగురు వ్యక్తులు ఇస్లాంను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించారు. ఆ ఏడుగురు వ్యక్తుల పేర్లు ఇలా గలవు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్ రజి, అమ్మార్ రజి, అమ్మార్ తల్లి సమియా రజి, సోహైబ్ రజి, బిలాల్ రజి మరియు మిఖ్దాద్ రజిలు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా వారి పిన్నాన అయినా అబూతాలిబ్ ద్వార రక్షణ కల్పించాడు, అబూబకర్ రజికు వారి తెగవారి ద్వారా రక్షణ కల్పించాడు. శత్రువుల దౌర్జన్యాల నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితముగా లేకుండెను, అబూ బకర్ కూడ వారి తెగ వారి దౌష్టత్వం నుండి సురక్షితముగా లేకుండెను అనే విషయాన్ని నేను గత జుమా ప్రసంగంలోనే తెలిపాను. ఆరంభములో కొన్ని రోజుల వరకు వారు సురక్షితముగా ఉన్నప్పటికి తరువాత ఖురైష్‌ల చేతిలో వీరు కూడ చిత్రహింసలకు గురి అయ్యారు. మొత్తానికి పైన కథకుడు తన అభిప్రాయమును తెల్పుచుండెను. వారికి ఎవరో ఒకరు సహాయం చేయుటకు ఉన్నారు. ఏవైన ఇబ్బందులకు గురి చేసినచో వారి సహాయకులు ప్రశ్నించేవారు. కాని బలహీనులైన, బానిసలైన మిగిలిన వారిని ఖురైష్‌లు పట్టుకొని చిత్ర హింసలు పెట్టేవారు. వారికి ఇనుప కవచాలను తొడిగించి మండుతున్న ఎండలో నిలబెట్టేవారు, అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేసేవారు. అందరి కన్న ఎక్కువగా బిలాల్ రజిను చిత్రహింసలకు గురి చేసేవారు. ఎందుకనగా వారి గురించి ఎవరు అడిగేవారు లేరు. అందుకే బిలాల్ రజితన ప్రాణాలను అల్లాహ్‌కు అప్పగించెను. హజ్రత్ బిలాల్ రజి ఎల్లప్పుడు తమ విశ్వాసంపై పటిష్టముగానే నిలచేవారు. నిగ్రో జాతిలో కూడ వారికి ఎలాంటి ప్రాధాన్యత లేకుండెను. అందుకే వారు వారిని పట్టుకొని బంధించి తిరుగుబోతు యువకుల చేతికి ఇచ్చేవారు. వారు వారిని మక్కాలోని వీధులలో, లోయలలో, ఎత్తు పల్లాలలో ఇడ్చుకుంటూ తీసుకవెళ్ళేవారు. అయినా కూడ బిలాల్ రజి అహద్ అహద్ అని అనేవారు. ఇది ఇబ్నే మాజాకు చెందిన కథనము. (సునన్ ఇబ్నే మాజా, ఫజాయిలుల్ బిలాల్ హదీస్ 150, అనువాదం నూర్ ఫౌండేషన్).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి హజ్రత్ బిలాల్ రజి విశ్వసించిన నాటి ఆరంభ రోజులను గూర్చి తెల్పుచూ ఒకచోట ఇలా వ్రాసారు: ఆరంభ ముస్లింలలో ఒకరైన హజ్రత్ ఖబ్బాబ్ రజియల్లాహ్ తాలా అన్హ్ మొదట బైఅత్ చేశారా? లేకా బిలాల్ రజి మొదట బైఅత్ చేశారా? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు గలవు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బానిస మరియు ఒక స్వతంత్రుడు ఇరువురు అందరికంటే ముందుగా నన్ను స్వీకరించారు అని తెల్పినారు. కొందరు ఈ వాఖ్యముకు అర్థముగా హజ్రత్ బిలాల్ రజిమరియు హజ్రత్ అబూబకర్ రజిఅని పేర్కొన్నారు. మరి కొందరు అబూ బకర్ రజి మరియు ఖబ్బాబ్ రజి అని పేర్కొన్నారు. (మిస్రి సాహెబ్ కే ఖిలాఫత్ సే ఇన్‌హారఫ్ కే ముతల్లిఖ్ ఉపన్యాసం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 14, పుట 598).

హజ్రత్ బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు సీరత్ ఖాతమున్న బీయ్యీన్‌లో హజ్రత్ బిలాల్ ఎదుర్కొన్న బాధలను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు: బిలాల్ బిన్ రిబాహ్ ఉమయ్యా బిన్ ఖలఫ్ యొక్క నిగ్రోజాతికి చెందిన బానిస. ఉమయ్యా మధ్యాహ్న వేళలో ఒకవైపు పై నుండి తీవ్రమైన ఎండ కొడుతుండగా, మక్కా నగరం లాంటి ఎడారి ప్రదేశంలో నిప్పుల భట్టి వలె ఎండలు మండుతాయి. అంతటి ఎండలో బయటికి తీసుకవచ్చి బట్టలు లేకుండా ఇసుకపై పడుకోబెట్టి వారి చాతిపై మండుతున్న పెద్ద పెద్ద బంధరాళ్ళను పెట్టించేవాడు. ఆపై లాత్ మరియు ఉజ్జాలనే నీ దైవంగా అంగీకరించుము, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవాన్ని వదిలి వేయుము అని చిత్రహింసలకు గురి చేసేవాడు. బిలాల్‌కు అరబి బాష ఎక్కువగా వచ్చేది కాదు. అందుకే కేవలం అహద్ అహద్ అనగా అల్లాహ్ ఒక్కడే, అల్లాహ్ ఒక్కడే అని మాత్రమే పలికేవాడు. ఈ సమాధానం వినగానే ఉమయ్యా ఇంకా కోపగ్రస్తుడు అయ్యేవాడు, అందుకని వారి మెడలో త్రాడి కట్టి అల్లరి మూకలకు

అప్పగించేవాడు. ఆ అల్లరి మూకలు మక్కా నగర వీధులలో వారిని ఇడ్చుకుంటూ తిరిగేవారు, ఫలితముగా వారి శరీరమంతయు గాయాలతో రక్తసిక్తమయ్యేది. అయినా కూడ వారి నోటి నుండి అహద్ అహద్ అనే పదాలు మాత్రమే వెలువడేవి. హజ్రత్ అబూబకర్ వారి చిత్రహింసలను చూడలేక ఒక పెద్ద మొత్తాన్ని చెల్లించి వారిని ఉమయ్యా నుండి విడిపించారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 140).

హజ్రత్ బిలాల్ రజి ప్రస్థానం చేసి మదీనా వచ్చినప్పుడు వారు హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా రజి ఇంట్లో బస చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్ రజి మరియు హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ రజి మధ్య సోదరత్వంను నెలకొల్పినారు. మరొక కథనములో హజ్రత్ బిలాల్ రజి మరియు హజ్రత్ అబూ రూయహ్ ఖైస్మి రజిల మధ్య సోదరత్వంను నెలకొల్పినట్లు గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 176, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకున్న తరువాత అనుచరులు అనారోగ్యానికి గురి కావడం ప్రారంభించారు. వారిలో హజ్రత్ అబూబకర్, హజ్రత్ బిలాల్, హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీరత్‌లు కూడ ఉన్నారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకున్న తొలి రోజులలో హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ బిలాల్‌కు జ్వరం వచ్చినది. హజ్రత్ అబూబకర్‌కు జ్వరం వచ్చిన ప్రతిసారి ఈ అరబి పద్యాలను పాడేవారు. అనువాదం ఇలా గలదు: ప్రతి ఒక్కరు ఉదయం తమ ఇంట్లో మేలుకోగానే వారికి అందరు శుభోదయం చెప్పుతారు. కాని వాస్తవానికి మరణం బూట్లకు ఉన్న లేస్ కన్న దగ్గరగా ఉంటుంది. హజ్రత్ బిలాల్‌కు జ్వరం తగ్గగానే గట్టిగా ఈ పద్యాన్ని పడేవారు. అనువాదం ఇలా గలదు: బహుశా నాకు తెలిసినచో నేను ఒక రాత్రి మక్కాలోని లోయ ప్రాంతాలలో గడిపేవాడిని, నా చుట్ట ప్రక్కల అజ్‌ఖైర్ మరియు జలీల్ పేరు గల గడ్డి నా చుట్టు ప్రక్కల ఉండేది. మరొక రోజు నేను మజన్నా ప్రాంతానికి చేరుకొని అక్కడి నీరు త్రాగేవాడిని. మక్కా నుండి కొన్ని మైళ్ళ దూరంలో ఉన్నటువంటి మరా జహ్రాన్ ప్రాంత సమీపంలో ఉన్నటు వంటి ఒక ప్రదేశం. మూర్ఖత్వపు కాలంలో అరబ్‌కు చెందిన ప్రముఖ జాతర మరాజహ్రాన్‌లో అకాజ్ తరువాత కొనసాగేది. అరబ్ ప్రజలు అకాజ్ తరువాత ముజన్నా వెళ్ళిపోయేవారు. అక్కడ వారు 20 రోజుల వరకు బస చేసేవారు. మొత్తానికి బిలాల్ ఇలా తెల్పినారు: అక్కడి మంచినీటిని త్రాగేవాడిని. షామా, తిఫిల్ పర్వతాలు కూడ నా ఎదురే నిలబడి ఉండేవి. ఇది పద్య రూపంలో తెల్పుచున్నాడు. మక్కాకు 10 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి పర్వతం పేరు తిఫీల్, దాని ప్రక్కనే ఉన్నటు వంటి మరో పర్వతం పేరు షామా. మరల హజ్రత్ బిలాల్ ఇలా అన్నారు: ఓ అల్లాహ్! షోఅబ్ బిన్ రబిఅ, ఉత్బా బిన్ రబిఅ, ఉమయ్య బిన్ ఖలఫ్‌లకు ధరిద్రం పట్టును గాకా! ఎందుకనగా వారు మమ్ము మా జన్మభూమి నుండి వ్యాధిగ్రస్త నగరం వైపు మమ్ము పంపినారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! మా కొరకు మదీనాను మక్కా నగరం వలే ఎంతో ప్రియమైనదిగా మార్చుము. హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ బిలాల్‌ల పద్యాలు విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేశారు: ఓ అల్లాహ్ ! మాకు మక్కా ఎంతో ప్రయమైన నగరముగా ఉండెనో అంతే ప్రియమైన నగరంగా మదీనాను మార్చుము. ఓ అల్లాహ్! మా సాఅ మరియు మా ముద్దలలో కూడ శుభములను కలుగజేయుము. సాఅ మరియు ముద్ద కొలతల పాత్రలు. వాటి ద్వారా తూకాలు, కొలతలు జరుపేవారు. ఆపై మదీనా నగరాన్ని మా కొరకు ఆరోగ్యవంతమైన నగరముగా మార్చుము. ఆ నగరపు జ్వరాన్ని జుహఫా వైపు తరలించుము. జుహఫా కూడ మక్కా చుట్టు ప్రక్కలలో ఉన్నటు వంటి ఒక ప్రముఖ నగరం. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హా మరల ఇలా తెల్పినారు: మేము మదీనాకు చేరుకున్న రోజులలో ఆ నగరం అన్నిటికంటే ఎక్కువ అనారోగ్యమైన వాతవరణం గల నగరాలలో ఇదికూడ ఒక నగరంగా ఉండేది. మరల వారు ఇలా తెల్పినారు: బుత్‌హాన్ కాలువలో కొద్ది పాటి మొత్తంలో నీరు ప్రవహించేది, ఆ నీరు కూడ రుచి లేకుండేవి, పైగా వాసన వచ్చేవి. బుత్‌హాన్ కూడ మదీనాకు సమీపంలోని ఒక లోతట్టు ప్రాంతము. (సహి బుఖారి కితాబుల్ ఫజాయిల్ మదీనా, బాబ్ కరాయితు న్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం అన్ తఅరిల్ మదీనతు హదీస్ 1889) (సేకరణ: ఫ్రాంగ్ సీరత్ పుట 58, 180, 259, జవార్ అకాడమి పబ్లికేషన్స్) (షమాఇల్ న్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 76, అనుబంధం) (షరఅ జర్కాని అలా మవాహిబ్ లిల్ దునియతు సంపుటి 2, పుట 172, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

దేశ విభజన జరిగిన సమయంలో ఖాదియాన్ నుండి ప్రస్థానం చేయవలసి వచ్చినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హ్ అహ్మదీయులను ఉద్దేశిస్తూ మదీనా ప్రస్థానం, హజ్రత్ బిలాల్ సంఘటనలను, ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలను దృష్టియందు ంచుకొని ఇలా హితబోధ చేశారు: ఇతరులను గూర్చి నాకు తెలియదు, ఇతరులకు నేను ఏమి తెలుపడం లేదు. అనగా ఇతర ముస్లింలు కూడ, అహ్మదీయేతరులు కూడ ప్రస్థానం చేసి వచ్చారు. కాని నేను అహ్మదీయులకు తెల్పు విషయమేమనగా, మీరు దోచుకోబడ్డారు, ప్రస్థానం వలన సర్వస్వంను కోల్పోయారు అనే ఆలోచనలను వదిలి వేయండి. ఆస్తులను, జన్మభూమిని విడిచి పెట్టినందుకు కలత చెందిన అనుచరుల పట్ల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చింతించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు మదీనా పేరు యస్రబ్‌గా ఉండెను. అక్కడ మలేరియా జ్వరం అధికముగా వచ్చేది. మలేరియా వ్యాపించడం ప్రారంభించగానే అనుచరులు అనారోగ్యానికి గురైనారు. మరోవైపు జన్మస్థలాన్ని వదిలి వచ్చామనే దిగులు కూడ గలదు. వారిలో కొందరు ఓ మక్కా! ఓ మక్కా! అని ఏడ్వసాగారు. ఒకరోజు హజ్రత్ బిలాల్‌కు కూడ జ్వరం వచ్చినది. వారు పద్యరూపంలో గుర్తుచేసుకుంటూ ఏడ్వసాగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పరిస్థితులను చూసి కోపగించుకొన్నారు. మీరు ఇలాంటి పనులు చేయుటకే ఇక్కడి వచ్చారా? అని మందలించారు. ప్రస్థానం చేసినప్పుడు మరల ఏడుపు ఎందుకు?. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హ్ అహ్మదీయులను ఉద్దేశించి మరల ఇలా ఉపదేశించారు: ప్రస్తుతం భారతదేశం నుండి పాకిస్తాన్‌కు ప్రస్థానం చేసి వచ్చిన వారికి నేను తెల్పునదేమనగా, మీరు సంతోషముగా ఉండండి. మీరు ఏమి కోల్పోయారో దానిని గూర్చి ఆలోచించకండి. మీరు ఎవరు కొరకు కోల్పోయారో తెలుసుకోండి. ఒకవేళ మీరు దేవుని కొరకు ఇస్లాం అభివృద్ధి కొరకు కోల్పోయినచో ఆనందించండి . ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికి మీరు మీ వెన్నుముకలను వంగిపోకుండా చూసుకోండి. మీ ముఖాలపై విచారం కనిపించకూడదు. ఎల్లప్పుడు సంతోషం కనిపించవలెను. (ఖాదియాన్ సే హమారి హిజ్రత్ ఏక్ అస్మాని తఖ్దీర్ థీ, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 21, పుట 379).

అహ్మదీయులము ఈ ఆలోచన ధోరణిని కల్గిఉండేవారము. ఆ కాలపు ఖలీఫా మనకు ఈ విధముగా హితబోధ చేశారు. అల్లాహ్ తాలా కొరకు, ఇస్లాంకు సేవచేయుట కొరకు మాత్రమే మనం ప్రస్థానం చేశాము. కాని గతంలో పాకిస్తాన్ ఏర్పాటుకు వ్యతిరేకముగా ఉన్నటు వంటి వారే నేడు పాకిస్తాన్ స్థాపనలో, ఏర్పాటులో కీలక పాత్ర పోషించాము అనే తప్పుడు ప్రకటనలు చేస్తూ, మోసగిస్తూ పాకిస్తాన్ స్థాపనలో, నిర్వాహణలో అందరి కంటే ఎక్కువ త్యాగాలకు పాల్పడిన అహ్మదీయులకే నేడు ప్రాథమిక హక్కులు లేకుండా చేస్తున్నారు. ఏ ధర్మ వైభవం కోసం, ఏ ధర్మంనకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రస్థానం చేశావో పాకిస్తాన్ పార్లమెంట్ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆ ధర్మము పేరును కూడ ఎత్తకుండా చేసింది. మనకు వారి ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదు. కాని విచారం కల్గు అంశమేమనగా, పేరు గాంచిన దేశాగుత్తాదీపతులు కేవలం అహ్మదీయులపైనే దౌర్జన్యం చేయడమే కాకుండా పాకిస్తానీయులపై కూడ దౌర్జన్యం చేస్తూ, ప్రపంచములో దేశానికి తలంవంపులు తీసుకవస్తున్నారు. అంతేగాకా దేశాభివృద్ధికి ఆటంకముగా నిలుస్తున్నారు. ఒకవేళ వీరు లేకుండా ఉన్నచో నేడు ఆ దేశం అభివృద్ధి చెందుతూ ఎక్కడికో వెళ్ళిపోయేది. కాని వారు దేశాన్ని చేడపురుగుల

వలే నాశనం చేస్తున్నారు. ఇంత జరుగుచున్న కూడ పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులు మాత్రం ప్రత్యేకించి పాకిస్తాన్‌లో ఉంటున్న అహ్మదీయులు దేశ అభివృద్ధి కొరకు తమ శక్తి సామర్థ్యములన్నింటిని వెచ్చించండి. ఆపై అట్టి దుష్టల నుండి దేశాన్ని కాపాడమని అల్లాహ్ తాలాతో దుఆలు కూడ చేయగలరు. మొత్తానికి ఈ ఘటన రావడం వలన ఈ విషయాన్ని కూడ ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఇప్పుడునేను మరల హ్రజత్ బిలాల్ వాఖ్యములను ప్రస్తావించెదను.

అత్తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విధముగా లిఖించబడియున్నది. హ్రజత్ బిలాల్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర యుద్ధాలన్నింటిలో పాల్గొన్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 180, బిలాల్ బిన్ రబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

బదర్ యుద్ధంలో ఇస్లాంకు బద్ధ శత్రువైన హ్రజత్ బిలాల్ రజి ఉమయ్య బిన్ ఖలఫ్‌ను హతమార్చెను. పైగా అతడు హ్రజత్ బిలాత్ రజి ఇస్లాంను స్వీకరించినందున చాలా చిత్రహింసలకు గురి చేసేవాడు.

(సీరతుస్సహాబ సంపుటి 2, పుట 156, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ ఇషాఅత్ ఉర్ధూ బాజార్ కరాచి 2004)

ఉమయ్య బిన్ ఖలఫ్ హత్యోద్ధాంతం బుఖారి షరీఫ్‌లో పేర్కొనబడింది. ఈ వాఖ్యమును ఖబీబ్ బిన్ అసాఫ్ ప్రస్తావనలో కూడ ఆ హత్యోద్ధాంతంను వివరముగా తెలిపాను. కానిబా సంఘటనకకు హ్రజత్ బిలాల్‌తో ప్రత్యక్ష సంబంధము ఉన్నందున ఇక్కడ కూడ కొద్ది మేరకు ప్రస్తావించెదను.

హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఈ విధముగా ఉల్లేఖించారు: నేను ఉమయ్య బిన్ ఖలఫ్‌కు ఒక లేఖ వ్రాసాను. దాని సారంశమేమనగా, ఆ రోజులలో మక్కా ఒక యుద్ధ రంగంలో మారినందున నా ఆస్తి పాస్తులను భార్య పిల్లలను కాపాడుము, అందుకు ప్రతిఫలముగా నేను అతని ధనమును, వ్యాపారమును మదీనాలో కాపాడుతాను. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు ఉమయ్య బిన్ ఖలఫ్‌తో పురాతన సంబంధాలు ఉండేవి. ఉమయ్య బిన్ ఖలఫ్ అవిశ్వాసుల సైన్యంలో ఒక సైనికుడిగా బదర్ యుద్ధంలో పాల్గొన్నాడు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు కూడ ఉమయ్య యుద్ధంలో పాల్గొన్న విషయం తెలిసింది. ఆ పురాతన అనుబంధాల వలన యుద్ధం తరువాత ఆ రాత్రిని ఉమయ్యను కాపాడుటకు కూడ ప్రయత్నించాడు. కావున ఈ విషయంను గూర్చి స్వయముగా వారే ఈ విధముగా తెల్పుచున్నారు: ఉమయ్యను బదర్ యుద్ధంలో చూసినందున యుద్ధం ముగిసిన రాత్రి ముసల్మానులందరు పడుకున్నాక ఉమయ్యను కాపాడుటకు నేను ఒక పర్వతం వైపు ఒంటరిగా బయలుదేరాను. ఎందుకనగా అతడు పర్వతానికి అటు వైపు ఉన్న విషయం నాకు తెలిసింది. కావున అతడు ఏదో పనిపై అటు వైపు వెళ్ళి ఉండవచ్చును. అందుకే అతనిని కాపాడుటకు నేను కూడ వెళ్ళాను. కాని హ్రజత్ బిలాల్ దూరం నుండి అతనిని చూసి గుర్తుపట్టినాడు. ఆపై అన్సార్‌ల బృందం వద్దకు వెళ్ళి అక్కడ ఉమయ్య బిన్ ఖలఫ్ ఉన్నాడు. ఒకవేళ అతడు ప్రాణాలతో బయటపడినచో నా ప్రాణాలకు ప్రమాదం పోంచి ఉండును అని ఆవేధన వ్యక్త పర్చగా కొంత మంది అన్సార్‌లు మమ్ములను వెంబడించ సాగారు. అందుకు నేను వారు మమ్ములను చూసి, పట్టుకుంటారని ఆందోళన చెందిన వారిని అడ్డగించుటకు ఉమయ్య కుమారుడిని వారిని అడ్డుకొనుటకు ప్రయత్నించుము, ఈ లోగా కొద్ది దూరము వరకు మేము ముందుకు వెళ్ళుతాము అని వెనుకాలే ఉండమని చెప్పాను. కాని వారు ఉమయ్య కుమారుడి ఒకే ఒక దాడిలో హతమార్చినారు. అలా నా ప్రయత్నం ఫలించలేదు. వారు ఉమయ్య కుమారుడిని హతమార్చి మమ్ములను వెంటాడడం ప్రారంభించారు. ఉమయ్య చాలా లావుగా ఉన్నందున త్వరత్వరగా తప్పించుకోలేక పోయాడు. చివరికి వారు మా సమీపంనకు చేరుకోని మమ్ము ముట్టడించగా, నేను ఉమయ్యను కూర్చోమని అన్నాను. అందుకు అతడు కూర్చున్నాడు. అతనిని కాపాడుటకు నేను అన్ని విధాలుగా ప్రయత్నించాను. మమ్ములను వెంబడిస్తున్న వారు నా కాళ్ళ క్రిందినుండి ఉమయ్య శరీరం లోకి ఖడ్గాలను దించారు. అలా వారు చివరికి ఉమయ్యను హతమార్చినారు. వారిలో ఒకరు నా కాలును కూడ గాయపర్చారు. (సహి బుఖారి కితాబుల్ వకాఅత్ బాబ్ ఇజా అవ్‌కల్ అల్ ముస్లిం.... హదీస్ 2301).

మరొక కథనములో ఈ విధముగా గలదు: ఆ కథనములోని కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించెదను. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా తెలియజేశారు. నేను వారిద్దరిని అనగా ఉమయ్యను మరియు అతని కుమారుడిని తీసుకొని అక్కడి నుండి బయలు దేరాను. అనుకోకుండా హ్రజత్ బిలాల్ నాతో ఉమయ్యను చూశారు. హ్రజత్ బిలాల్ ఇస్లాంను స్వీకరించినందుకు ఇస్లాంను వదిలి వేయమని హ్రజత్ బిలాల్‌ను ఉమయ్య మక్కాలో చాలా చిత్రహింసలకు గురి చేసేవాడు. హ్రజత్ బిలాల్ ఉమయ్యను చూడగానే అవిశ్వాసుల నాయకుడు ఉమయ్య ఇక్కడే ఉన్నాడు, ఒకవేళ ఇతడు ప్రాణాలతో బయటపడినచో నాకు ప్రాణాపాయం కల్గునని గట్టిగా అరిచారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరల ఇలా అన్నారు. నేను ఆ పిలుపును విని నీవు నా ఖైదీలను గూర్చి ఇలా ఎందుకు అరుస్తున్నావు అని మందలించాను. కాని హ్రజత్ బిలాల్ పదే పదే అరుస్తూనే ఉన్నాడు. నేను కూడ ప్రతి సారి వీరు నా ఖైదీలు అని సమాధానం ఇచ్చేవాడిని. అయినా కూడ హ్రజత్ బిలాల్ గట్టిగా అరవసాగెను. ఓ అల్లాహ్ సహాయకులారా! ఇతడు అవిశ్వాసుల నాయకుడు ఉమయ్య బిన్ ఖలఫ్, ఒకవేళ ఇతడు ప్రాణాలతో బయటపడినచో నా ప్రాణాలకు ప్రమాదం అని అరవసాగెను. పదే పదే అరవసాగెను. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరల ఈ విధముగా తెల్పినారు. వారి అరుపులు, కేకలు విని అన్సార్‌ల ఒక బృందం పరుగెత్తుకుంటూ అక్కడికి చేరుకుంది. వారు మమ్ములను నలువైపుల నుండి చుట్టు ముట్టారు. ఆపై హ్రజత్ బిలాల్ ఖడ్గమును చేత పట్టుకొని ఉమయ్య కుమారుడిపై దాడి చేయగా అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయెను. అందుకు ఉమయ్య భయంతో ఎంతో గట్టిగా అరిచెను. అలాంటి అరుపులు నేను ఎన్నడు వినలేదు. ఆ తరువాత అన్సార్‌లు వారి ఇరువురుని ఖడ్గాలతో అంతమొందించారు. (సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 232-233, బాబ్ జికర్ మఘాజి/ ఘజ్వా బదర్ కుబ్రా ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హ్రజత్ బిలాల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సెక్రటరిగా లేదా కోశాధికారిగా కూడ వ్యవహరించేవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 1, పుట 415, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2016).

హ్రజత్ ఇబ్నే అబ్బాస్ రజి యల్లాహ్ తాలా అన్‌హ్‌ను ఒక వ్యక్తి మీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఏ ప్రయాణమైనా చేశారా? అని ప్రశ్నించెను. అందుకు వారు ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నాకు బంధుత్వం లేనిచో బహుశా నేను వారితో ప్రయాణం చేసి ఉండేవాడిని కాదు అని సమాధానం నిచ్చారు. ఇలా చెప్పడంలోని ద్దేశం

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

ఏమిటనగా, వారు బాల్యంలో ఉన్నందున కేవలం బంధుత్వం వలనే వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రయాణం చేయు అవకాశం లభించినది. మరల ఇలా తెల్పినారు: ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ కసీర్ బిన్ సలత్ ఇంటి సరిహద్దుల వరకు చేరుకొని అనుచరులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత మహిళల వద్దకు చేరుకొని వారిని ఉద్దేశించి కూడ ప్రసంగించారు, హితబోధ చేశారు. వారిని ధాన ధర్మాలు చేయాలని ప్రోత్సహించారు. అందుకు మహిళలు తమ చేతులకు ఉన్నటు వంటి ఒంగరాల్లను తీసి, హ్రజత్ బిలాల్ పట్టుకున్న వస్త్రంలో వేసేవారు. ఆ సమయంలో హ్రజత్ హుజూర్ (స) వెంటనే ఉన్నారు. ఒక దుప్పటిని పట్టుకొని ఉన్నందున అందరు ఆ దుప్పటిలో తమ ఆభరణాలను వేశారు. హ్రజత్ ఇబ్నే అబ్బాస్ ఈ కథనాన్ని తెల్పినారు. ఆ తరువాత హుజూర్ స మరియు హ్రజత్ బిలాల్ ఇంటికి తిరిగి వచ్చారు. (సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ వజూ అల్ సబ్యిన్ వ మతా అలైహిం అల్ ఘుసల్... హదీస్ 863).

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు: అల్లాహ్ కొరకు నన్ను ఎన్ని ఇబ్బందులకు గురి చేశారనగా, నా అంతగా ఇతరులెవరిని ఇబ్బందులకు గురి చేయలేదు. అల్లాహ్ కొరకు నన్ను ఎంతగా భయభ్రాంతులకు గురి చేశారనగా నా అంతగా మరెవరిని భయభ్రాంతులకు గురి చేయలేదు. ప్రతి మూడవ రోజు నాకు, బిలాల్‌కు తినడానికి ఏమి దొరికేది కాదు. కేవలం కొద్ది మోతాదులోనే లభించేది. ఎంతో తక్కువ స్థాయిలో భోజనం లభించేది. (సునన్ ఇబ్నే మాజా అబ్‌వాబుల్ మనాకిబ్ బాబ్ ఫజాయిల్ బిలాల్ రజి హదీస్ 151, అనువాదం, నూర్ ఫౌండేషన్ రబ్వా).

తరువాత హ్రజత్ బిలాల్ రజి మొట్ట మొదటి అజాన్ ఇచ్చువ్యక్తిగా కూడ భాగ్యమును పొందాడు. హ్రజత్ బిలాల్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవించినంత కాలం ప్రయాణంలోను, ఇంట్లోను అజాన్ ఇచ్చువ్యక్తిగానే కొనసాగారు. ఇస్లాం చరిత్రలో అజాన్ ఇచ్చిన మొట్ట మొదటి వ్యక్తి కూడ బిలాల్ గారే. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 1, పుట 415, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2016).

ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: నమాజ్‌కు పిలిపించడం కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శంఖం ఊదించాలని నిర్ణయించారు. ఆ తరువాత గట్టిగా పిలవడం చేయాలిఅని నిర్ణయించడం జరిగింది. ఇది బుఖారికి చెందిన హదీస్. ఆ కథనములో ఈ విధముగా గలదు: నమాజ్ సమయంలో శంఖమును పూరించాలని అనుచరులు సలహాలు ఇచ్చారు. ఆ తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఒక కలను చూసారు. అందులో వారికి ఆకుపచ్చని రెండు వస్త్రాలు ధరించిన ఒక వ్యక్తి ఒక శంఖమును చేత పట్టుకొని ఉన్నట్లుగా కనిపించాడు. అందుకు నేను ఆ కలలోనే ఆ వ్యక్తిని ఓ దేవుని దాసుడా! నాకు ఆ శంఖమును అమ్మగలవా? అని నేను అడిగాను. అందుకు దీనితో ఏమి చేసుకుంటావు? అని నన్ను ప్రశ్నించెను. అందుకు నేను దాని ద్వారా నేను ప్రజలను నమాజ్‌కు పిలుస్తాను అని సమాధానమిచ్చాను. అప్పుడు అతడు ఇంతకన్న గొప్ప విధానమును నీకు తెలుపనా? అని ప్రశ్నించారు. అందుకు నేను అవును అని సమాధాన మిచ్చాను. అప్పుడు నాకు అతడు ఈ అజాన్ పదాలను నేర్పించినాడు. అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, అష్‌హదు అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్ అష్‌హదు అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్, అష్‌హదు అన్న ముహమ్మదుర్రసూలుల్లాహ్ అష్‌హదు అన్న ముహమ్మదుర్రసూలుల్లాహ్, హయ్యా అల స్వలాత్ హయ్యా అల స్వలాత్, హయ్యా అలల్ ఫలహ్ హయ్యా అలల్ ఫలహ్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, లా ఇలాహా ఇల్లల్లాహ్. మరల కథకుడు ఇలా తెల్పినాడు: హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇంట్లో నుండి బయలుదేరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తన కలను గూర్చి వివరముగా తెల్పినారు. వారు ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నేను కలలో రెండు పచ్చటి వస్త్రాలు ధరించిన వ్యక్తిని చూశాను. అతడు శంఖాన్ని పట్టుకొని నిలబడ్డాడు. ఆ తరువాత జరిగిన సంభాషణలను అజాన్ పదాలను వినిపించాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మీ మిత్రుడు ఒక కలను చూశాడు అని తెల్పినారు. ఆ తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌తో నీవు మస్జిద్‌కు వెళ్ళిఅక్కడ బిలాల్ ఉంటాడు, అతనికి ఈ పదాలను నేర్పించుము, అతడు గట్టిగా అజాన్ ఇచ్చును అని సూచించారు. ఎందుకనగా నీ కంటే వారే గట్టిగా అజాన్ ఇవ్వగలరని కూడ చెప్పారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇలా తెల్పినారు. నేను బిలాల్‌తో కలసి మస్జిద్‌కు వెళ్ళాను. వారికి నేను ఈ పదాలు నేర్పుచుండగా వారు గట్టిగా అజాన్ ఇవ్వడం ప్రారంభించారు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఈ అజాన్ పదాలను విని ఇంటి నుండి హుజూర్ (స) వద్దకు చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రమాణం! నేను కూడ వారు చూసినట్లుగానే ఈ పదాలతో అజాన్ ఇవ్వడాన్ని కలలో చూశాను. (సునన్ ఇబ్నే మాజా కితాబుల్ అజాన్ బాబ్ బద ఉల్ అజాన్ హదీస్ 706)( సహి బుఖారి కితాబుల్ అజాన్ బాబ్ బదుల్ అజాన్ హదీస్ 604)

ఈ విషయాన్ని తెల్పుచూ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసారు:

అప్పటి వరకు నమాజ్ కొరకు పిలవడం కొరకు ప్రత్యేకించి ఒక ప్రకటన గాని అజాన్ గాని ఏర్పాటు చేయబడలేదు. అనుచరులు నమాజ్ సమయాన్ని తెలుసుకొని స్వయముగా మస్జిద్‌కు చేరుకునేవారు. కాని ఈ విధానము తృప్తి కరముగా లేకుండెను. మస్జిద్ నబ్వీ నిర్మాణం పూర్తి అయినా తరువాత ముసల్మానులను నమాజ్ కొరకు ఏ విధముగా ఏకం చేయాలనే ఆలోచన మరింత పెరుగసాగింది. ఒక అనుచరుడు క్రైస్తవులు గంట కొట్టినట్లుగా గంట కొంటాలని సూచించగా, మరొక అనుచరుడు యూదుల వలే శంఖము పూరించాలని సలహా ఇచ్చెను. మరొకరు మరో విధమైన సలహాలు ఇస్తూనే ఉన్నారు. కాని హ్రజత్ ఉమర్ రజి మాత్రం ఒక వ్యక్తిని నిర్ణయించి నమాజ్ సమయం కాగానే నమాజ్‌కు సమయం అయినది అని గట్టిగా పిలుపునిచ్చినచో బాగుటుంది అని సలహా ఇచ్చారు. ఈ సలహా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నచ్చినది. అందుకే హ్రజత్ బిలాల్‌కు ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది. ఆ తరువాత నమాజ్ సమయం కాగానే హ్రజత్ బిలాల్ అస్వలాత్ జామిఉ అనిగట్టిగా పిలుపునిచ్చేవారు. ప్రజలు కూడ ఏకం అయ్యేవారు. ఒకవేళ నమాజ్ కొరకు కాకుండా ఇతర అవసరాల కొరకు సమావేశ పర్చదలచినచో ఆ సమయంలో కూడ ఈ విధముగానే గట్టిగా పిలుపునిచ్చేవారు. అలా కొంత కాలం గడిచిన తరువాత ఒక అనుచరుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్అన్సారి అనుచరుడికి ప్రస్తుతం ఉన్నటు వంటి పదాలతో అజాన్‌ను ఒక కలలో నేర్పించడం జరిగింది. వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనితన కలను గూర్చి వివరముగా తెలియజేశారు. ఆ కలలో ఒక వ్యక్తి అజాన్ రూపంలో ఈ పదాలను గట్టిగా పలుకుచున్నట్లు విన్నాను అని తెలిపారు. అందుకు హుజూర్ (స) ఇది దేవుని వైపు నుండి వచ్చిన కల అని తెల్పి బిలాల్‌కు ఈ పదాలను నేర్పించమని అబ్దుల్లాహ్‌కు సూచించారు. దైవికముగా హ్రజత్ బిలాల్ మొదటిసారిగా ఈ పదాలతో అజాన్ ఇవ్వడం ప్రారంభించగానే, హ్రజత్ ఉమర్ ఆ అజాన్ పదాలను విని త్వరత్వరగా పరుగెత్తుకుంటూ హుజూర్ (స) సన్నిదికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! ఈ రోజు బిలాల్ ఏ పదాలతోనైతే అజాన్ ఇస్తున్నాడో ఖచ్చితముగా ఆ పదాలతోనే ఒక వ్యక్తి అజాన్ ఇస్తున్నట్లుగా నేను

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

కల చూశాను అని విన్నవించుకున్నారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పదాలను వింటున్న సమయంలో అందుకు అనుగుణముగానే దైవవాణి అవతరించడం ప్రారంభించినది. మొత్తానికి ఆ విధముగా ప్రస్తుతం ఉన్నటు వంటి అజాన్ విధానం ప్రారంభమైనది. అలా ప్రారంభమైన విధానం ఎంతగొప్పగా, అందముగా ఉన్నదనగా, అంతకు మించిన మరొక విధానం ఎక్కడ లేకుండెను. ఆ విధముగా మొత్తానికి ప్రతి రోజు సార్లు ఇస్లామీయ ప్రపంచములో ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో ప్రతి గ్రామంలో ప్రతి మస్జిద్‌లో దేవుని ఏకత్వం మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను గూర్చిన పిలుపు ఎలుగెత్తి చాటడం జరుగుతుంది. ఈ అజాన్ ఇస్లామీయ బోధనలకు సారంశం. ఎంతో అందముగా, ఆకర్షవంతముగా ఈ పదాలు ప్రజల నాడి వద్దకు చేరుకుంటు న్నాయి. (సీరతు ఖాతమున్నబీయ్యీన్ పుట 271-272).

మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రి ద్వారా ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ బిలాల్ అజాన్ ఇచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయుటకు వారి గుమ్మం ముందు నిలబడి హయ్యా అలస్వలాత్, హయ్యా అలల్ ఫలహ్, అస్వలాత్ యా రసూలుల్లాహ్ ! అని అనేవారు. అనగా నమాజ్ కొరకు రండి, విజయము కొరకు రండి,నమాజ్ సమయం అయినది ఓ రసూలుల్లాహ్ అని అర్థం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి రావడంను హజ్రత్ బిలాల్ చూసి వెంటనే అఖామత్ పలికేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 176-177, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017)

ఇక్కడ వివరముగా తెలుపబడలేదు. ఇమాం మెహ్‌రాబ్‌లోకి వచ్చినప్పుడు అఖామత్ ఇవ్వడం జరుగుతుంది. మొత్తానికి కథనానికి సరైన విధముగా అనువాదం చేయలేదు, లేదా స్పష్టమైన విధముగా వివరించలేదు. మొత్తానికి ఇమాం మెహ్‌రాబ్‌కు వచ్చిన తరువాతయే అఖామత్ ఇవ్వడం సరైన విధానం.

సునన్ ఇబ్నే మాజాలక్ష హజ్రత్ బిలాల్ రజిఇలా ఉల్లేఖించారు: వారు ఫజర్ నామాజ్ గురించి తెలియజేయుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా, హుజూర్ (స) పడుకొని ఉన్నారని వారికి తెలుపడం జరిగింది. అందుకు హజ్రత్ బిలాల్ అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్, అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్ అని పలికేవారు. అలా ఫజర్ నమాజ్ కొరకు ఇచ్చునట్టి అజాన్‌లో ఈ పదాలను కలుపడం జరిగింది. (సునన్ ఇబ్నే మాజా కితాబుల్ అజాన్, బాబ్ సున్నత్ ఫిల్ అజాన్ హదీస్ 716)

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ బిలాల్ ! ఇవి ఎంతో గొప్ప పదాలు, వీటిని నీవు ఫజర్ అజాన్‌లో కలుపుము అని సూచించారు.

(ముఅజముల్ కబీర్, లితిబ్రాని బాబ్ బిలాల్ బిన్ రబాహ్ సంపుటి 1, పుట 355, హదీస్ 1081, దారుల్ అహాయా అత్తరాసుల్ అరబి 2002).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ముగ్గురు అజాన్‌లు ఇచ్చేవారు ఉండేవారు. హజ్రత్ బిలాల్ రజి, అబూ మొహ్‌జూరత్ రజి, అమర్ బిన్ ఉమ్మే మక్తూమ్ రజి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 177, బిలాల్ బిన్ రబాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

కొద్ది మేర వారి ప్రస్తావన మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తదుపరి ప్రసంగంలో తెలియజేయుదును. ప్రస్తుతం నేను కొందరు మృతులను గూర్చి తెలియజేయుదును. వారి జనాజ నమాజ్ కూడ చదువించెదను. కావున మిగిలిన ప్రస్తావన తదుపరి జుమాలో ప్రసంగించెదను. ఇన్షా అల్లాహ్.

మొదటి ప్రస్తావన చిరంజీవి రవూఫ్ బిన్ మఖ్సూద్ జూనియర్ బెల్జియం గారిది. వీరు యు.కే జామిఅ అహ్మదియ్య విద్యార్థి. వీరు సెప్టెంబర్ 4వ తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు బెల్జియంలోని హాస్లెట్ ప్రాంతానికి చెందిన వారు. 2018లో జామిఅ అహ్మదియ్యలో ప్రవేశం పొందారు. వీరు బెల్జియంలో 10వ తరగతి పూర్తి చేసి వచ్చారు. ఈ చిరంజీవుడు స్వచ్ఛతతో కూడిన స్వభావం గలవారు, మానవ సేవా దృక్పథం గలవారు, వారికి ఉన్నటువంటి కృషి, పట్టుదల వలన వారు తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు చాలా ఇష్టమైన వారు. కొన్ని రోజుల క్రితమే వీరికి బ్రేయిన్ ట్యూమర్ వచ్చింది. ఆరు నుండి ఏడు మాసాల వరకు వీరు అనారోగ్యముగానే ఉన్నారు. ఎంతో సహనంతో, ధైర్యంతో అనారోగ్యాన్ని ఎదురించారు. చివరికి అల్లాహ్ సన్నిదికి చేరుకున్నారు.

వీరి తాతా గారి వలన సుమారు 1950లో వారి వంశంలో అహ్మదియ్యత్ వచ్చింది. వారి తాతా గారికి మంచి పలుకుబడి ఉండేది. ఆ సమయంలో బంధువులు వ్యతిరేకులు వారిని ఏమి అహ్మదియ్యత్ స్వీకరించినందున ఏమి అనలేదు. కాని వారి మరణం తరువాత వారి కుటుంబ సభ్యులకు చాలా వరకు వ్యతిరేకతను ఎదుర్కొవలసి వచ్చింది. వారి తల్లిగారి కుటుంబం నుండి వారి ముత్తాత అబ్దుల్ ఆలా గారు మరియు వారి శ్రీమతి ఇరువురు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చేతిపై బైఅత్ చేశారు. రవూఫ్ బిన్ మఖ్సూద్ గారు తమ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులే గాకుండా ముగ్గురు చెల్లెలు మరియు ఇద్దరు సోదరులను వదిలి వెళ్ళారు. వారి తండ్రి గారి పేరు హుమాయూ౦ కాగా, తల్లి పేరు ముహ్‌స్నా భేగం సాహెబా గారు. వారి ఒక కుమార్తే పేరు నిషాత్. వీరి వయస్సు 18 సంవత్సరాలు, ఒక కుమారుడి పేరు స్వాలిహ్ వీరి వయస్సు 124 సంవత్సరాలు, మరో కుమార్తే పేరు తస్నియా హుమైజా వీరి వయస్సు 9 సంవత్సరాలు, మరొ కుమారుడి పేరు ఫాతేహ్ బిన్ మఖ్సూద్ వీరి వయస్సు 7 సంవత్సరాలు, చిన్న కుమార్తే పేరు జన్నతు స్వామియత్ వీరి వయస్సు 4 సంవత్సరాలు.

బెల్జియం అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: బాల్యం నుండి ఆ విద్యార్థిని చూసే భాగ్యము నాకు లభించింది. ఆ విద్యార్థి చాలా అసాధారణ శక్తి గలవారు, నేను వారి గ్రామానికి ఎప్పుడు వెళ్ళిన కూడ ఆ బాలుడిని మస్జిద్‌లో ఉండడాన్ని మరియు సంతోషంగా, సద్గుణాలతో నడుచుకోవడాన్నే చూశాను. వారి మరణం తరువాత రెండు రోజుల వరకు ఆ బాలుడి పట్ల సానుభూతి చూపువారి కొరకు మస్జిద్ బైతుర్రహీం అల్కన్‌లో ఏర్పాట్లు చేశాము. అనేక మంది జమాఅత్ సభ్యులు ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. వారిలో అధికులు రోధించడాన్ని చూశాను. వారందరు ఆ విద్యార్థి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనారోగ్యముగా ఉన్న మొదటి రోజులలోనే వారికి బ్రేయిన్ క్యాన్సర్ ఉందనే విషయాన్ని మరియు అది బహుశా ప్రాణంతకముగా మారవచ్చనే విషయాన్ని కూడ డాక్టర్ గారు వారికి ముందే తెల్పినారు. అయినా కూడ వారి ముఖములో ఏనాడు నిరాశ నిరుత్సాహాలు రానివ్వలేదు. ఏనాడు అధైర్యపడలేదు. డాక్టర్ల సమావేశంలో ఒక డాక్టర్ ఈ విధముగా తెల్పినారు. ఆ విద్యార్థి మాట్లాడుటకు ప్రయత్నిస్తున్న సమయంలో నేను అనేక విషయాలను గూర్చి మాట్లాడాను. వారి మాటల ద్వారా వారు ఒక అసాధారణ బాలుడిగా, దూరదృష్టి గల బాలుడనే విషయం అర్థమైనది. ఎంతో బాధకరమైన ఆ అనారోగ్యంలో కూడ ఈ బాలుదు ఏనాడు ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని మరి కొందరు డాక్టర్లు తెల్పినారు. డాక్టర్ల సూచనల మేరకు ఇలాంటి స్థితిలో సహజంగానే రోగికి చాలా కోపం వస్తుందని డాక్టరు తెలిపారు. కాని ఈ బాలుదు చాలా సహనంను, ఓర్పును ప్రదర్శించారు. మరల అమీర్ సాహెబ్ గారు ఈవిధముగా వ్రాసారు: ఆ బాలుడు ఎంతో ఎక్కువ స్థాయిలో ఖిలాఫత్ పట్ల అభిమానంను ప్రదర్శించేవారు. పూర్తి విధేయతను చూపేవారు. ఎల్లప్పుడు వారి ముఖముపై చిరునవ్వు కనిపించేది. చిన్నవారైనను, పెద్ద వారైనను ప్రతి ఒక్కరితో గౌరముగా, కలిసిమెలిసిగా ఉండేటట్లు వ్యవహరించేవారు.

హాస్లెట్‌కు చెందిన మురబ్బిగారు ఈ విధముగా వ్రాసారు: అనారోగ్య లక్షణాలు బయటపడడానికి ముందే రమజాన్ మాసంలో అత్ఫాలుల్ అహ్మదియ్యలకు ఆన్‌లైన్ ద్వారా తరగతులు తీసుకొమ్మని కోరగా, ఎంతో క్రమబద్ధముగా తరగతులు తీసుకోవడం ప్రారంభించారు. తరువాత వారికి అనారోగ్య లక్షణాలు బయటపడ్డాక వారిని ఆసుపత్రిలో చేర్పిన తరువాత కూడ వారు ఆసుపత్రి నుండి ఆన్‌లైన్ తరగతులను కొనసాగించారు. కొన్ని కొన్ని సందర్భాలలో తరగతులు తీసుకునే సమయంలో స్పృహ కోల్పోయిన స్థితి కూడ ఏర్పడేది. కాని త్వరిత గతిలోనే వారు మరల అదుపులోకి వచ్చేవారు.

మరల తరగతులను కొనసాగించేవారు. ఏనాడు కూడ వారు నా పరిస్థితి బాగాలేదు. నేను క్లాస్ తీసుకోలేను అని అనలేదు. అత్ఫాలుల్ కూడ మీకు ఇబ్బందిగా ఉన్నచో తరగతులు తీసుకోకండి అని విన్నవించుకోగా, వారు మాత్రం నేను జామిఆకు తిరిగి వెళ్ళినచో అక్కడ ఖలీఫతుల్ మసీహ్ సెలువులలో నీవు ఏమి చేశావు అని ప్రశ్నించినచో నేను ఏం సమాధానం ఇవ్వాలి?, నేను ఏ విధముగా జమాఅత్‌కు సేవా చేశాను అని చెప్పాలి? అని సమాధానం ఇచ్చేవారు. ఒక ఉత్సాహం, ఒక శ్రద్ధ, ఒక పట్టుదల వారిలో ఉండేది.

మరొక మురబ్బిగారు ఈ విధముగా వ్రాసారు: 2010లో ఒక వారం రోజుల పాటు ఈ బాలుడు వఖ్ఫే ఆర్జి కోసం వచ్చారు. ఆ సమయంలో ఆ బాలుడిని వారి తండ్రి గారు నా వద్దకు తీసుకొని వచ్చారు, మా వద్ద ఎందుకు వదిలి వెళ్ళుచున్నారు అనగా వారు ఈ బాలుడిని జామిఆకు పంపించాలి. కావున ఇప్పటి నుండే అందుకు తగిన శిక్షణను ఇవ్వండి అని సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో కూడ ఈ బాలుడు ఐదు పూటల నమాజ్‌లే గాకుండా ఉదయం వేళ తహజ్జుద్ నమాజ్ కూడ సల్పేవారు. మస్జిద్ అల్కేన్‌ను నిర్మిస్తున్నప్పుడు లేదా పునర్: నిర్మాణం చేస్తున్నప్పుడు, అందులో మార్పులు చేర్పులు చేస్తున్నప్పుడు కూడ ఆ బాలుడు శ్రమదాన కార్యక్రమాలలో పాల్గొన్నాడు. సెక్రటరి జాయిదాద్ గారు ఈ విధముగా తెల్పినారు: ఆ బాలుడు ఇసుక తీసుకరావడం, రాళ్ళను మోయడం వంటి కఠినమైన పనులు చేసేవాడు. ఎంతో సంతోషముగా, శ్రద్ధతో పనులు చేసేవారు. అందరి కంటే ముందు సలాం చేసే అలవాటు కూడ ఈ బాలుడికి గలదు. ఆ బాలుడి తల్లి ఈ విధముగా వ్రాసారు: తనపై ఇతరులకు ప్రాధాన్యత ఇచ్చేవాడు. సాధారణముగా స్కూల్‌కు ఇంటి నుండే భోజనం తీసుకెళ్ళేవాడు, అక్కడే భోజనం చేసి తిరిగి వచ్చేవాడు. ఒక రోజు ఇంటికి వచ్చి నాకు అన్నం వండించమని కోరగా, నీ బాక్స్ నీవు తీసుకవెళ్ళావు కదా? అని అడుగగా, ఒక తోటి విద్యార్థి అన్నం బాక్స్ తెచ్చుకోలేదు కావున అతనికి తన బాక్స్‌ను ఇచ్చినట్లు, ఇంటికి వెళ్ళి తాను అన్నం తిని వస్తానని సమాధానం ఇచ్చాడు. అదే విధముగా తన తోటి విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించేవాడు. మీ భవిష్యత్తుపై చింతన కల్గుతుందని వారితో అనేవాడు. తమ మిత్రులతో మీరు మంచి గుణగణాలు కల్గిన వ్యక్తులను మిత్రులుగా ఎంచుకోండి, అలా మంచి భవిష్యత్తును సిద్ధం చేసుకోండి అని సలహాలు ఇచ్చేవాడు. ఇజ్తిమాలలో, జల్సాలలో శ్రద్ధతో డ్యూటీలు చేసేవాడు. వారి అధికారి ఇలా అనేవారు: ఒకసారి వారికి సెక్యూరిటిలో డ్యూటి వేయడం జరిగింది. ఆ రాత్రి వారికి తినడానికి కొన్ని పదార్థాలు ఇవ్వగా ముందుగా నా మిత్రునికి ఇవ్వండి అని సమాధానం ఇచ్చాడు. వఖ్ఫే నౌ పిల్లల తల్లిదండ్రులతో మీ పిల్లలను కూడ జామిఆకు పంపించాలని పదే పదే సూచించేవాడని వారు తెల్పినారు.

వారి తల్లియే గాకుండ వారి తల్లిదండ్రులు ఇరువురు ఆ బాలుడి అనారోగ్య కాలంలో చాలా సహనం, ఓర్పుతో గడిపారు. వారి తల్లి ఇలా తెల్పినారు: మేము నిన్ను దేవుని మార్గంలో అంకితం చేశాము. డాక్టర్లు కూడ నిరాశ చెందారు, అపనమ్మకాన్ని వ్యక్త పరిచారు. అయినా కూడ ఎంతో ధైర్యంతో ఇప్పుడు నీవు వెళ్ళుచున్న ప్రదేశం కూడ చాలా ఉత్తమమైన ప్రదేశం అని, దేవుని ప్రీతిపైనే సంతృప్తిని వ్యక్త పర్చాలని సూచించేవారు. స్వయముగా ఆ బాలుడు కూడ దేవుని ప్రీతిపైనే సంతృప్తి వ్యక్త పర్చేవాడు. ఆ తరువాత ఆ బాలుడు నాతో దిగిన ఒక ఫోటోను తన మంచం ప్రక్కనే పెట్టించుకున్నారు. ఆ ఫోటో ఆసుపత్రిలో ప్రచారానికి కారణం అయ్యింది. మీరు ఏ కమ్యూనిటికి చెందిన వారు? అని డాక్టర్లు ప్రశ్నించేవారు. అందుకు వారు మేము అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు చెందిన వారమని తెలిపే వారు, అంతేగాకా అవతరించవలసిన మసీహ్ అవతరించాడు అని కూడ ప్రచారం చేసేవారు. మరల అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: నేను ఆ బాలుడితో మీరు అనారోగ్యముతో ఉన్నప్పటికి ప్రచార కార్యక్రమం కొనసాగిస్తున్నారు అని తెలుపగా వారు చాలా సంతోష పడేవారు.

మరల బెల్జియంకు చెందిన సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య గారు ఇలా వ్రాసారు: ఆ బాలుడికి ఖిలాఫత్‌తో చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. మరల ఇలా తెల్పినారు: ఒకసారి నేను వారితో అత్ఫాల్ మరియు వఖ్ఫే నౌ తరగతులలో మీరు వర్తమాన ఖలీఫాకు లెటర్ వ్రాయాలని సూచించగా, ఈ బాలుడు మాత్రం నా వద్దకు వచ్చి మురబ్బి గారు నాకు ఉర్దూలో లెటర్ వ్రాయడం రాదు, కావున మీరు ముందుగా నాకు ఒక లెటర్ వ్రాసి ఇవ్వండి, దానిని నేను చూసి వ్రాస్తాను అని విన్నవించుకున్నాడు. మీరు నాకు వ్రాసి ఇచ్చినచో నేను ఆ పదాలను చూసి వ్రాస్తాను అని తెల్పినాడు. అందుకు నేను మిగిలిన పిల్లలు డచ్ భాషలో వ్రాస్తున్నారు, కావున నీవు కూడ డచ్ బాషలో వ్రాయుము అని సూచించాను. ఇది జామిఆకు రాక ముందు విషయం. అందుకు ఆ బాలుడు నా ఉత్తరం నేరుగా హుజూర్ గారి వద్దకు చేరుకోవాలని నేను కోరుకుంటున్నాను, ఫలితముగా వారు నా కోసం దుఆ చేస్తారు అని సమాధానం ఇచ్చాడు. మరల మురబ్బి గారు ఈ విధముగా వ్రాసారు: చిరంజీవి రవూఫ్ బిన్ మఖ్సూద్ నిలబడి ఈ విధముగా ప్రతిజ్ఞ చేసేవాడు. నేను నా ప్రాణాలను, ధనమును, సమయాన్ని, గౌరవాన్ని త్యాగం చేయడానికి అన్ని వేళల సిద్ధముగా ఉంటాను. అలా ఈ చిరంజీవి తన చివరి క్షణాల వరకు తన ప్రతిజ్ఞను నేరవేర్చినాడు. ఆ బాలుడికి అనేక మంది అహ్మదీయేతర మిత్రులు ఉండేవారు. వారందరు ఎక్కి ఎక్కి ఎడవడంను నేను చూశాను. అలా ఏడుస్తున్న వారి మిత్రులలో ఒకరిని రవూఫ్ బిన్ మక్సూద్‌ను గూర్చి అడుగగా, అతడు చాలా మంచివాడు, మా గురించి ఎక్కువగా ఆలోచించేవాడు కాని ఈ రోజు అతడు మమ్ములను విడిచి వెళ్ళిపోతున్నాడు అని ఏడుస్తూనే సమాధానం ఇచ్చాడు. ఇలాంటి మంచి గుణం గల మిత్రులు కొందరికి మాత్రమే దొరుకుతారు.

ఇదియే గాకుండా ఈ బాలుడికి ప్రచారం అంటే చాలా ఇష్టం. మసీహ్ అవతరించాడు అనే కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ఇతరులు కొద్దిగా మొహమాటంను చూపారు కాని ఈ బాలుడు మాత్రం అందరిని పట్టుకొని కార్యాలయానికి తీసుకవచ్చేవాడు, వారికి జమాఅత్ లిటరేచర్ కూడ ఇచ్చేవాడు. పైగా చర్చలు జరిపించేవాడు, అతిథులను గూర్చి పరిచయం చేసేవాడు. ప్రతి ప్రచార కార్యక్రమములో అతిథులను తీసుకవచ్చేవాడు. మొత్తానికి ఈ బాలుడు జామిఆ ఉత్తీర్ణత చేయుటకు ముందే ఒక మంచి మురబ్బి మరియు ముబల్లిఘ్‌గా నిరూపించుకున్నాడు. అల్లాహ్ తాలా తన నిర్ణయాల వెనుక గల కారణాలను స్వయముగా బాగుగా ఎరుగును. కొన్ని సార్లు మంచివారిని అతడు చాలా త్వరగా తన వద్దకు తీసుకవెళ్ళు తాడు, అల్లాహ్ తాలా ఈ చిరంజీవిని కరుణించుగాకా! మన్నించుగాకా! వారి స్థాయిని పెంచును గాకా! వారి తల్లిదండ్రులకు సహనంను ఓర్పును అందించు గాకా!.

రెండవ జనాజ జఫర్ ఎక్బాల్ ఖురైష్ గారిది. వీరు ఇస్లామాబాద్‌కు చెందిన మాజి నాయిబ్ అమీర్ జిల్లా ఇస్లామాబాద్ గారు. వీరు సెప్టెంబర్ 3వ తేదిన 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఒక స్వచ్ఛమైన కుటుంబానికి చెందినవారు వీరు. వీరి తాతా గారైన అబ్దుల్లాహ్ ఖురైషి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. అబ్దుల్లాహ్ గారు 1904లో బైఅత్ చేశారు. అబ్దుల్లాహ్ గారి భార్యపేరు అమతుల్ హమీద్ గారు. అమతుల్ హమీద్ గారి తాతా గారైన హజ్రత్ ఖలీఫా నూరొద్దీన్ గారు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. ఈ ఖలీఫా నూరొద్దీన్ గారు మరొకరు. అంతేగాని వీరు మొదటి ఖలీఫా గారు కాదు. వీరిపేరే ఖలీఫా నూరొద్దీన్ గారు. హుజూర్ అలైహిస్సలాం వారి ప్రముఖ రచన తొహ్ఫా గోల్డవియా పుస్తకములో కశ్మీర్‌లోని శ్రీనగర్ ఖానియార్ వీధులో గల మసీహ్ సమాధిని గూర్చి చేసిన పరిశోధనలలో వీరి సేవలను గూర్చి ప్రత్యేకముగా వ్రాసారు. జఫర్ ఎక్బాల్ ఖురైషీ గారు అమృతసర్‌లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆ తరువాత భారతదేశ విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడిన తరువాత రావల్‌పిండిలో 10వ తరగతి పూర్తి చేశారు. ఆ తరువాత ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీని పొందారు. ఆ తరువాత వారికి ప్రభుత్వ ఉద్యోగం లభించినది. ఆ తరువాత యూనాన్ నుండి ఎం.ఎస్. సి డిగ్రీని పూర్తి చేశారు. ఆ తరువాత టెక్సీలా విశ్వ విద్యాలయం నుండి ప్రాజెక్ట్ మేనజర్‌గా సేవలందించారు. 1994లో వీరు చీఫ్ ఇంజనీయర్‌గా ప్రభుత్వ ఉద్యోగం నుండి పదవి విరమణ చేశారు. ఆ తరువాత వీరు ఇస్లామాబాద్‌కు

మకాం మార్చారు. అక్కడ వారు అనేక విధాలుగా జమాఅత్‌కు సేవలందించారు. ఆ క్రమంలోనే వీరు 1998లో నాయబ్ అమీర్‌గా ఎన్నుకో బడ్డారు, ఆ సమయంలో వారు అనేక సార్లు తాత్కాలిక అమీర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. 2019 వరకు సుమారు 21 సంవత్సరాలు వీరు నాయబ్ అమీర్‌గా సేవలందించారు. పెద్ద వయస్సుకు చేరుకున్న తరువాత వారు కూడ అనేక అనారోగ్య సమస్యలకు గురైనారు. అనారోగ్యముగా ఉన్నప్పటికి కూడ వారు క్రమం తప్పకుండా మస్జిద్‌కు వచ్చేవారు. ఆపై తన దిన చర్యను పూర్తి చేసేవారు. చాలా తక్కువ మాట్లాడేవారు, మంచి సలహాలు ఇచ్చేవారు, నిర్వాహణ వ్యవహారంలో కూడ వారికి చాలా అనుభవం గలదు. ఎంతో శ్రద్ధతో, జాగ్రతగా పనులు చేపట్టేవారు. జమాఅత్ ధనమును కాపాడాలనే చింతన గలవారు. చాలా జాగ్రతలు తీసుకునేవారు, నేను నాజిర్ ఆలాగా కొనసాగిన తరుణంలో వీరిని చాలా దగ్గరిగా గమనించడం జరిగింది. మాషా అల్లాహ్ నిస్వార్థముగా, ఎంతో విధేయతతో బాధ్యతలను చేపట్టారు. వారి పై అధికారులు వయస్సులో వారికన్న చాలా చిన్నవారు. అయినా కూడ వీరు వారి పట్ల చాలా విధేయతను ప్రదర్శించేవారు.

వారి జ్ఞాపకార్థం వారి భార్య అమతుల్ హమీద్ జఫర్‌తో పాటు అమతుల్ ర్రషీద్ సాహెబా, డాక్టర్ సదఫ్ జఫర్ సాహెబా, షాజియా చౌద్రి సాహెబా, ఆయిషా తారీఖ్ సాహెబా అను నలుగురు కుమార్తెలు గలరు. వీరిలో ఒకరు మాత్రమే లాహోర్‌లో ఉన్నారు, మిగిలిన ముగ్గురు కెనడాలో ఉన్నారు. వారి ఒక కుమార్తె ఆయిషా జఫర్ ఇలా తెల్పినారు: వారు బాల్యంలో స్కూల్‌కు వెళ్ళిన తరుణంలో వార్షిక పరీక్షల కంటే ముందు నా వైపు నుండి వర్తమాన ఖలీఫా గారికి ఉత్తరం వ్రాసేవారు. పొజిషన్ వచ్చిన తరువాత మరల ఉత్తరం వ్రాసేవారు. ఆ లేఖలకు సమాధానం వచ్చినప్పుడు వాటిని గట్టిగా చదివి వినిపించేవారు. అలా నేను పెద్ద వయస్సుకు చేరుకున్న తరువాత స్వయముగా నన్నే ఉత్తరము వ్రాయమని తెలుపేవారు, అందుకు వారు లేటర్ వ్రాసి నాకు ఇచ్చేవారు. దానిని అనుసరించి నేను వ్రాసేదానిని. ఎంతో ప్రేమగా చిన్న వయస్సులోనే నా మనస్సులో ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలను, వినయ విధేయతలను నాటినారు. అల్లాహ్ తాలా ఈ మహాత్ముడిని కరుణించుగాకా! మన్నించు గాకా!, వారి స్థాయిని పెంచుగాకా, కుటుంబీకులకు సహనం, ఓర్పును ప్రసాదించుగాకా!. ఆమీన్.

మరొక జనాజ హానరేబుల్ కాబీనేకా బాజా కా టే గారిది. వీరు సెనిగాల్‌కు చెందిన వారు. వీరు ఆగష్టు 24వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఎంతో ధైర్యవంతులు, స్వచ్ఛత గలవారు, ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలు గలవారు, జమాఅత్ పట్ల స్వాభిమానం గలవారు, సేవా దృక్పథంను కల్గిన వారు, త్యాగ స్ఫూర్తిని, ఆతిథ్య స్వభావంను కల్గియున్నవారు. ఇవి వారి ప్రత్యేక విశిష్టతలు. జమాఅత్ బృందాలకు ఆతిథ్యం ఎంతో గౌరవముగా చేసేవారు. జమాఅత్ బృందం ఎప్పుడు వారి ప్రాంతానికి వచ్చిన వారి ఇంట్లోనే ఆతిథ్యం తీసుకోవాలనేది వారి ఆకాంక్ష. ఆతిథ్యం చేసేవారు. ఒకవేళ ఎవరైన బయటి భోజనం చేసినచో వారి పట్ల చాలా అయిష్టతను ప్రదర్శించేవారు. తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కోపగించుకునేవారు. అతిథుల కొరకు ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసేవారు, అన్ని రకాల సౌకర్యాలను, వసతులను ఏర్పాటు చేసేవారు. వీరు సోసలిస్ట్ పార్టి తరుపున ఎన్నుకోబడుతూ సుమారు 18 సంవత్సరాల వరకు పార్లమెంట్ సభ్యులుగా కొనసాగారు. ఒక స్వచ్ఛమైన, విధేయత గల అహ్మదీయులు వీరు. జమాఅత్ పేరు రిజిష్టర్ కానంత వరకు జమాఅత్ ఆస్తులన్ని వీరి పేరుపైనే ఉన్నాయి. వారిని గూర్చి మిష్నరి ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసారు. వీరు 2012లో సెనిగాల్‌కు వచ్చారు. ఆ తరువాత నే జమాఅత్ రిజిష్ట్రేషన్ ప్రక్రియా పూర్తి అయినది. అప్పుడు వారు ఇలా అన్నారు. ఇక జీవితంపై ఎలాంటి నమ్మకం లేదు. మీరు త్వరగా జమాఅత్ ఆస్తులను జమాఅత్ పై మార్చుకోగలరు. మరల ఇలా అన్నారు. ఎప్పుడు క్లిష్ట సమయం వచ్చినను దానిని ఎదుర్కొనడం కోసం వీరు ముందు వరసలో ఉండేవారు. ఒక మిష్నరి కంటే ఎక్కువగా జమాఅత్ సేవలు చేసేవారు. వారు చాలా కాలం పాటు తంబాకండా రీజన్‌కు జమాఅత్ సదర్‌గా కొనసాగుతూ చాలా సేవలు అందించారు. కేంద్రీయా కమిటీలో సెక్రటరి ఉమూరే ఖారిజాగా కూడ వీరు సేవలు అందించారు. వీరు తమ మరణానికి పూర్వం జమాఅత్ స్కూల్ కొరకు మూడు ఎకరాల భూమిని జమాఅత్‌కు అంకితం చేశారు. అదే విధముగా జమాఅత్ ప్రాంతీయ మిషన్ హౌజ్ కొరకు కూడ మూడు ఎకరాల భూమిని కేటాయించారు. అలా వారు మృతి చెందుటకు పూర్వమే ఆరు ఎకరాల భూమికి సంబంధించిన కాగితాలను వారు మన ముబల్లిఘ్ డీకూ హమీద్ గారికి అప్పగించారు, ఆపై ఇది జమాఅత్ న్యాసమని, దీనిని జాగ్రతగా కాపాడాలని చెప్పారు. ఆపై మరల ఇలా అన్నారు. నేను గనికనాకరికి వెళ్ళుచున్నాను. మరల నేను తిరిగి వస్తాననే నమ్మకం లేదు అని అన్నారు.

లండన్ జల్సాలలో కూడ వారు అనేక సార్లు వచ్చారు. వీరు ఖలీఫతుల్ మసీహ్‌ఉర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారి కాలంలో నుండి వచ్చేవారు. చివరిగా వీరు 2019వ సంవత్సరపు జల్సాలో కూడ పాల్గొన్నారు. నన్ను కూడ కలిసారు. అక్కడి ప్రాంతీయ అమీర్ గారితో కూడ ఇలా అన్నారు. ఇక జీవితంపై ఎలాంటి నమ్మకం లేదు. కావున ఖలీఫ గారి ముందు కూర్చోవాలని నాకు కోరిక గలదు అని విన్నవించు కున్నారు. తద్వారా ఎక్కువ సమయం ఖలీఫా గారిని చూచు భాగ్యం నాకు లభిస్తుంది అని అక్కడే కూర్చున్నారు. ఆ తరువాత భేటి సమయంలో నా ఆకాంక్ష నెరవేరింది అని నాతో అన్నారు.

మౌలాన మునవ్వర్ ఖుర్షీద్ గారు ఇలా వ్రాసారు: సెనిగాల్‌లో వీరు చాలా పలుకుబడి మరియు ప్రజాధారణ గల వ్యక్తులు. వీరు సెనిగాల్‌లోని ప్రముఖ నగరమైన తంబాకొండాకు చెందినవారు. వీరు జన్మఃతా రాజకీయ కుటుంబానికి చెందినవారు. ప్రాథమికముగా వీరు విద్యావృత్తికి చెందిన వారు. కాని తరువాత కాలంలో రాజకీయ ప్రవేశం చేశారు. 1995లో హానరెబుల్ జెగ్ జింగ్ డిప్టి స్పీకర్ నేష్నల్ అసెంబ్లీ గారి ద్వారా వీరికి జమాఅత్ సందేశం అందినది. మొత్తానికి అల్లాహ్ తాలా త్వరగానే వారి మనస్సు ముడిని విప్పగా వారు విశాల దృక్పథంతో, విజ్ఞత గల మనస్సుతో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. సెనిగాల్‌లో తొలిదశలో బైఅత్ చేయువారిలో అధికులు రోజు వారి కూలీలు మాత్రమే. లేదా వ్యవసాయ రైతులు. వారు కేవలం వారి స్థోమతకు అనుగణముగానే ఆర్థిక త్యాగాలు చేసేవారు. కాని వీరు బైఅత్ చేసిన తరువాత ఎల్లప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విశాల హృదయంతో ఆర్థిక త్యాగాలు చేయు భాగ్యమును పొందారు. ఎంతో ధైర్యవంతులు, భయమంటే తెలియని అహ్మదీయులు. జమాఅత్ ప్రచార కార్యక్రమములో చాలా అభిమానం గలవారు. వారిని కలిసే ప్రతి ఒక్కరి జమాఅత్ సందేశమును అందించే వారు. చివరికి దేశ ప్రధాన మంత్రికి కూడ జమాఅత్ సందేశమును అందించారు. వీరికి చాలా మిత్రులు కూడ గలరు. వారిని కలిసే ప్రతి ఒక్కరికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేసేవారు. వారి వాహనంలో ఎల్లప్పుడు జమాఅత్ లిటరేచర్స్ మరియు బైఅత్ ఫారంలు ఉండేవి. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిని మన్నించుగాకా!, వారి స్థాయిలను పెంచుగాకా!, వారి సంతానానికి కూడ స్వచ్ఛత, స్వాభిమానంను అందించు గాకా!, వారి కుటుంబీకులలో అహ్మదీయులు కాని వారికి కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించుగాకా!.

మరొక జనాజ నమాజ్ గౌ॥ ముబష్షీర్ లతీఫ్ గారిది. వీరు సుప్రీంకోర్టు న్యాయవాదులు. ప్రస్తుతం కెనడాలో ఉంటున్నారు. వీరు గతంలో లాహోర్‌లో ఉండేవారు. మే 5వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారికి అల్లాహ్ తాలా, వారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు ఖులఫాల పట్ల చాలా ప్రేమాభిమానాలు గలవు. వారి తాతా (తల్లి తండ్రి) గారైన గౌ॥ షేక్ మెహర్ అలీ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమీప మిత్రులలో ఒకరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హోషియార్ పూర్‌లోని వీరి గృహములోనే 40రోజుల ఏకాంత ప్రార్థనలు చేశారు. ఆ మధ్య కాలంలోనే హుజూర్ (అ) గారికి ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి ఒక గొప్ప భవిష్యవాణిని అందించడం జరిగింది. 17 సంత్సరాల వరకు ముబష్షీర్ లతీఫ్ గారికి లాహోర్ టౌన్‌లోని ఫైసలా బాద్‌కు సదర్ జమాఅత్‌గా కొనసాగారు. పాకిస్తాన్‌లో గల జమాఅత్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 15 OCT 2020 Issue No. 42.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

న్యాయవాదుల బృందంలో వీరు కూడ ఒకరు. ఈ విషయాన్ని వారు చాలా గొప్పగా చెప్పుకునేవారు. అనేక మంది దైవ ఖైదీల విడుదల విషయంలో, వారికి సహాయ సహకారములు అందించు విషయంలో వీరికి కూడ అవకాశం లభించింది. 1974లో జమాఅత్ ప్రాతినిథ్యం వహించిన ముగ్గురు న్యాయవాదుల బృందంలో వీరు ఒకరు. 46 సంవత్సరాల వరకు వీరు పంజాబ్ విశ్వవిద్యాలయంలో పాఠాలు బోధించు భాగ్యమును పొందారు. వీరు యునివర్సిటీలోని లా కాలేజిలో పాఠాలు భోదించేవారు. లాహొర్‌లోని మస్జిద్ మాడల్ టౌన్‌పై దాడి జరిగినప్పుడు వీరు కూడ ఆ సమయంలో అక్కడే ఉన్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు సురక్షితముగా బయటపడ్డారు. కాని వీరి చిన్న సోదరుడు నయీం సాజిద్ గారు మాత్రం మస్జిద్‌పై దాడి జరిగిన సమయంలోనే మృతి చెందారు. ఆ తరువాత వీరు కూడ కెనడా చేరుకున్నారు. నమాజ్‌లు, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, తహజ్జుద్ కూడ క్రమం తప్పకుండా సలిపేవారు. ఖుర్‌ఆన్ కరీం పట్ల చాలా ప్రేమాభిమానాలు గలవు. అల్లాహ్ అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరు తమ జ్ఞాపకార్థంగా వీరి భార్యతో పాటు ఆరుగురు కుమార్తెలను చాలా సంఖ్యలో మనుమరాల్లు మనుమడులను, ముని మనుమడులను వదిలి వెళ్ళారు.

లాహొర్‌కు చెందిన అమీర్ జమాఅత్ గౌ॥ మలిక్ తాహిర్ గారు ఇలా వ్రాసారు: గౌ॥ బారిస్టర్ ముబష్షిర్ లతీఫ్ గారు ఒక అనుభవజ్ఞులైన ఉన్నత విద్యను అభ్యసించిన గొప్ప న్యాయవాదులు. ఆ కాలంలో వారు లండన్ నుండి కూడ న్యాయవాద డిగ్రిని పొందారు. వీరికి జుడిషియరిలో చాలా గౌరవం గలదు. జమాఅత్ వ్యాజ్యముల విషయంలో 1984 తరువాత మన నవయువకులపై కలిమే తయ్యాబాను కించపరిచారనే తప్పుడు వ్యాజ్యములు మోపినప్పుడు అవి సాధారణ మిజిస్ట్రేట్ న్యాయస్థానంలో కొనసాగుతుండెను. ముబష్షిర్ గారు హైకోర్టు కంటే క్రింది కోర్టులలో వాదించకున్నను జమాఅత్ ప్రయోజనాల కొరకు క్రింది స్థాయి న్యాయస్థానాలలో న్యాయమూర్తి ముందు కూడ వాదించేవారు. అలా జమాఅత్ వ్యాజ్యాలలో నిస్వార్థముగా ఎన్నో రకాల సేవలను అందించారు. వారు ఎంతో అనుభవజ్ఞులు, న్యాయ సమ్మతమైన సలహాలు ఇచ్చేవారు. అనేక మంది న్యాయమూర్తులు, జడ్జులు కూడ వారి శిష్యులు. అయినా కూడ వారు తమ శిష్యుల ముందు వాదించడాన్ని ఎనాడు అవమానంగా భావించలేదు. సాధారణ స్థాయి న్యాయస్థానాలలో హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయవాదులు వాదించుటకు సుముఖతను చూపరు.

న్యాయ సలహాదారులైన ముబారక్ తాహిర్ గారు ఈ విధముగా వ్రాసారు: ముబష్షిర్ లతీఫ్ గారు 1974 నుండి జమాఅత్ సేవలు అందించడం ప్రారంభించారు. వారు సమ్దాని కమిషన్‌లో అహ్మదీయేతర న్యాయవాది ఏజాజ్ హుస్సైన్ బటాల్వీ గారిని కూడ ఓడించారు. 1984లో జారి చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకముగా కూడ వారు ధార్మిక న్యాయస్థానాలలో ఏర్పాటు చేసిన పినాల్‌లో ముబష్షిర్ లతీఫ్ గారు పాల్గొన్నారు. న్యాయబద్ధముగా ఆ వ్యాజ్యములో ఎలాంటి లాభము చేకూరదనే విషయం ముందే తెలుసు. మొత్తానికి వారు మరియు వారి మిత్రులు ఎంతో కృషితో ఆ కేసును సిద్ధం చేశారు.

అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, మన్నించుగాకా! వారి స్థాయిని అంతస్తులను పెంచునుగాకా!, వారి కుటుంబ సభ్యులకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును మనశ్శాంతిని అనుగ్రహించు గాకా!, ఆమీన్.

నమాజ్‌ల తరువాత వీరందరి జనాజ నమాజ్‌ను చదువించెదను. ఇన్నా అల్లాహ్.

(2వ పేజి తరువాత)

ప్రత్యేకించకుండా ఆయా సుగుణాల విస్తృతము జంతువులను కూడ వరించినది. అంతేగాకా హుజూర్ (స) జంతువుల ప్రాణాలను కాపాడుటకు కృషి చేశారు. వాటికి తమ దయ, అనుగ్రహము నీడల నుండి పుష్కలముగా భాగ్యమును ప్రసాదించారు.

ప్రేమతో గాయపర్చారు తమరు
ఆధారాలతో మెప్పించారు తమరు.
అజ్ఞానమును దూరం చేశారు తమరు
శాసన గ్రంథమును సంపూర్ణము చేశారు తమరు.
పవిత్రములను, అపవిత్రములను స్పష్టము చేశారు
అలైకస్సలాతు అలైకస్సలాము

మహోన్నత ఉపకారి అయిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిపూర్ణమైన ఛాయ రూపమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పంక్తులతో నేను నా వ్యాసమును ముగిస్తున్నాను. వారు (అ) ఇట్లు తెల్పిరి:

"నేను ఎల్లప్పుడు ఆశ్చర్యకర దృష్టితో చూచెదను, అది ఏమనగా, ఈ అరబీ ప్రవక్త ఇతడి నామము ముహమ్మద్, (అతడిపై వేల వేల అనుగ్రహములు మరియు శాంతులు) ఇతడు ఎంతటి ఉన్నత స్థానము గల ప్రవక్త. ఇతని ఉన్నత స్థానపు అవదు తెలియడం లేదు. మరియు అతని పవిత్ర స్వభావమును అంచనా వేయడం మానవుడి తరం కాదు, అతడు దేవుడుని అమితముగా ప్రేమించాడు. మానవజాతి పట్ల గల సానుభూతికి అతడి మనస్సు కరిగి పోయింది. అందువలనే అతడి హృదయ రహస్యమును తెలిసిన దేవుడు అతడిని ప్రవక్తలందరిపై మరియు పూర్వీకులపై చివరి వారిపై ఔన్నత్యమును ప్రసాదించాడు.

(హఖీకతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22పుట )

ప్రవక్త ప్రాధాన్యత వారు మానవజాతి పట్ల చూపే నిజమైన సానుభూతి కార్యకలాపాల వలన నిరూపితమవుతుంది. ప్రవక్తలందరి కంటే ఎక్కువగా ఈ సానుభూతి కార్యకలాపాలు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార వెలువడినచో, ఓ సర్వ జనులారా! లెమ్ము, ఆ సుగుణాలలో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రపంచంలో మరేవారు సాటి లేరని సాక్ష్యమివ్వుము.

సృష్టిని ఆరాధించే అంధులు ఈ వేల కొలది నిజమైన సానుభూతి ఉదాహరణలను చూపించినా ఈ పుణ్యప్రవక్తను గుర్తించడం లేదు.

(తబ్లీగ్ రిసాలత్ ..............................)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం ఒక గొప్ప సఫలీకృత జీవితము. తమరి నైతిక లక్షణాలు, తమ పవిత్ర శక్తి, దృఢ సంకల్పము, మరియు తమ బోధనల శ్రేష్ఠత, సంపూర్ణతలు, తమ ఆదర్శవంతమైన జీవన విధానము, తమ ప్రార్థనల స్వీకరింపు మనకు అన్ని విధాలుగా, అన్ని అంశాలలో ప్రకాశించు నిదర్శములను, చిహ్నాములు. వాటిని చూసి అవివేకి కూడ **తకులుకూ బిల్ ఇఖ్లాక్** అనగా అల్లాహ్ యొక్క సంపూర్ణ ఆదర్శవంతుడు, పరిపూర్ణ మానవుడు అని ప్రతి ఒక్కరు అంగీకరించెదరు. కాని అందుకు కావలసిన నిబంధన ఏమిటనగా, వారి హృదయాలలో వైరము, మొండి తనము ఉండకూడదు. (అల్ హఖమ్..)

**యారబ్బి సల్లె అలా నబియ్యిక దాయిమన్**
**ఫి అజహిద్దునియా వ బాసిన్ సాని.**

వ ఆఖిరుద్దావ అన అనిల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz